వాలంటీర్లకు నియామక పత్రాలు అందజేత

విశాలాంధ్ర- పులివెందుల టౌన్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం వాలంటీర్లకు వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లు నియామక పత్రాలను అందజేశారు. ఇటీవల పట్టణంలో కొంత మందిని సచివాలయ వాలంటీర్లుగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగా నియమితులైన వాలంటీర్లు అంకితభావంతో సేవలందించాలన్నారు. వారి సేవాభావల ఆధారంగా ఏడాకి ఒకమారు అవార్డులు, ప్రశంసాపత్రాలు అభిస్తాయన్నారు. అవితీనికి తావులేకుండా ఏర్పాటు చేసిన వాలంటీరు, సచివాలయ వ్యవస్థ ఆశించిన ఫలితాలు దక్కుతున్నాయన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన వాలంటీర్ల ద్వారా ప్రతి గడపకు సంక్షేమ ఫలాలను చేరవేయాలనే సంకల్పంతో పాలన సాగిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో నియమితులైన వాలంటీర్లు ఉత్తమ సేవలందించి మన్ననలను పొందాలని వారు కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆధ్మాత్మిక భావాలను అలవరచుకోవాలి

విశాలాంధ్ర- పులివెందుల: ప్రతి ఒక్కరూ ఆధ్మాత్మిక భావాలను అలవరచు కోవాలని బ్రహ్మపథం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణమాచార్య పేర్కొన్నారు. స్థానిక పూలంగళ్ల వద్ద రంగనాథస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో మంగళవారం రాత్రి ఆయన శ్రీమద్విరాట్ పోతులూరు బ్రహ్మేంద్ర స్వామి వారి జీవిత చరిత్రపై ఉపన్యాసమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 400 సంవత్సరాల క్రితమే విశ్వభవితపై కాలజ్ఞానం రచించా రన్నారు. బాల్యవివాహాల వల్ల కలిగే దుష్ఫరిమాణాలను తత్వాలలో వివరించారన్నారు. సమాజంలో మంచితనానికి మించిన దైవం మరెక్కడా దొరకదని బ్రహ్మంగారు వివరించారన్నారు. మానవ జీవన విధానంపై క్షుణ్ణంగా వివరించారని తెలియజేశారు. తల్లిదండ్రులకు సేవచేస్తే అది దేవదేవుడికి పూజలు చేసినట్లేనని తెలిపారు. మిగుల గారాభవంగా పెంచి పెద్దచేసిన తల్లిదండ్రుల పట్ల ప్రత్యేక భక్తిభావం అలవరచుకోవాలన్నారు. అలాగే జదగ్గురు చెప్పినట్ల ప్రతి ఒక్కరూ సనాతన ధరాన్ని ఆచరించాలన్నారు. ఈ సందర్భంగా కృష్ణమాచారిని పాలక మండలి ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, చైర్మన్ చింతకుంట సుధీకర్‌రెడ్డి, సభ్యులు పొట్టిపాటి మాధవాచారి, స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

క్షేత్రాలయంలో విద్యార్థులకు అన్నదానం

విశాలాంధ్ర - కమలాపురం : నగర పరిధిలోని కెఅప్పాయిపల్లెలోని ఎయిమ్ ఫర్ సేవ చిత్రాలయంలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఆర్ఐ కిరణ్ కుమార్ బసవరాజ్ జన్మదినని పునస్క రించమని స్థానిక క్షేత్రాలయంలోని విద్యార్థులకు ఆయన స్నేహితులు శివరామకృష్ణ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ తన స్నేహితుని జన్మదిన వేడుకలను పురస్కరించుకొని చేసే సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా అనాథల విద్యార్థులకు అన్నదానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంతకుముందే ఛత్రాల యంలోని విద్యార్థులు కిరణ్ కుమార్ బసవరాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి మహమ్మద్ రఫీ సురేష్ బాబు చంద్ర జాషువా తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకై వినతి

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ఆర్టీపీపీ నుండి ఇతర ప్రాంతాలకు ట్యాంకర్లు, టిప్పర్ల ద్వారా రవాణా అవుతున్న ఫ్లయాష్ వ్యవహారంలో నిబంధనలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం మండల సీపీఐ ఆధ్వర్యంలో మండల తాహసీల్దార్ నాగేశ్వరరావుకు అర్బన్ సీఐ మంజునాథరెడ్డికి ఓ వినతిపత్రం అందజేశారు. ఆయా వాహనాల యజమానులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఫ్లయాష్ తడి బూడిదను రవాణా చేస్తున్న నేపథ్యంలో అది రోడ్లపై పడుతూ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తోందని ఆ వినతిపత్రంలో గుర్తుచేశారు. ఫ్లయాష్ బూడిద కారణంగా పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని అనేకమార్లు స్థానికులు ధర్నాలు నిర్వహించి అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ ఫలితం లేదని వివరించారు. వినతిపత్రానికి సంబందించిన ప్రతులను జిల్లా కలెక్టర్, తిరుపతిలోని కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు పంపడం జరిగిందని ఆ వినతిపత్రంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి భవానీ శంకర్‌తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

భవణనిర్మాణ కార్మికులను ఆదుకోండి మహాప్రభో :ఏఐటీయూసీ

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ఇప్పటికైన భవణ నిర్మాణ కార్మికులను ఆదుకోండి మహాప్రభో అని భవణనిర్మాణ కార్మికసంఘం(ఏఐటీయూసీ) జిల్లా కోశాధికారి పూసల యేసోబు విజ్ఞప్తి చేశారు. బుధవారం పట్టణంలోని పీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ భవణనిర్మాణ కార్మికసంఘం కడప జిల్లా క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సంధర్భంగా యేసోబు మాట్లాడుతూ భవణనిర్మాణ కార్మికులు పోరాడి సాధించి సంపాదించుకున్న సంక్షేమ బోర్డును తూట్లు పొడిచిన వైసీపీ ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేసిందని అన్నారు. గతంలో పాదయాత్రలో మీ భవణనిర్మాణ కార్మికులకు నేను అండగా ఉండి మా ప్రభుత్వం వస్తే ఇంకా మెరుగైన సేవలు, క్లైములు చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన వెంటనే కార్మికుల మీద కక్ష గట్టినట్లు వ్యవహరిస్తూ సిమెంట్ ధరలను పెంచి ఇసుకకొరతతో కార్మికులకు పనులు లేకుండా చేసి తీరని అన్యాయం చేశారన్నారు. ఇప్పటికైన ఈ ప్రభుత్వం కొనసాగే ఈ ఒకటిన్నర సంవత్సరంలోపు చెస్ రూపంలో వచ్చే వందల కోట్ల రూపాయలను సంక్షేమ బోర్డులోనే ఉంచి భవణనిర్మాణ కార్మికులను ఆదుకోవాలని, వారి డబ్బు వారికే చెందాలనే విధంగా ప్రభుత్వాన్ని కోరుతున్నామని లేని పక్షంలో రాబోయే కాలంలో కొన్ని లక్షల మంది కార్మికుల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఏరియా అధ్యక్షుడు ఎం.సుధాకర్, సహాయ కార్యదర్శి కె.సుబ్బ రాయుడు, మేస్త్రీ వెంకటకృష్ణ, సత్యరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని అడిగితే అరెస్టులా ?: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప నగర సమితి ఆధ్వర్యంలో కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన చేపట్టారు. ఎఫ్ఆర్ఎస్‌ను ఉపసంహరిం చుకోవాలని అనంతపురంలో ఉన్న ఆర్డీ కార్యాలయానికి మున్సిపల్ కార్మికులను పోనివకుండ అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గం అని రాష్ట్ర ప్రభుత్వంపై ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి మండిపడ్డారు. మున్సిపల్ కార్మికులకు ఏపీ ఎఫ్ఆర్ఎస్‌ను ఉపసంహరించుకోవాలని కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప నగర సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ కార్మికులకు ఎఫ్ఆర్ఎస్‌ని రద్దు చేయాలని అనంతపురంలో ఉన్న ఆర్‌డి కార్యాలయం దగ్గర నిరసన వ్యక్తం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర సమితి పిలుపునిచ్చిందన్నారు. మున్సిపల్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను ఆర్డి కార్యాలయానికి పోనీవకుండా అడ్డుకోవడం చాలా దుర్మార్గం అని వారు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువొచ్చిన ఎఫ్ఆర్‌సి సిస్టంను మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, కార్మికులు కూడా వారి మొబైల్స్ ద్వారా ప్రతి దినం 4 మార్లు లొకేషన్స్ నందు హాజరు తీసుకోవాలని ఇప్పటికే చాలా మున్సిపల్ కార్పోరేషన్‌ల నందు కమిషనర్లు కార్మికులకు హుకుం జారీ చేస్తున్నారని అన్నారు. స్మార్ట్ ఫోన్ల వాడకం తెలియని మున్సిపల్ కార్మికులు తమ మస్టర్ పడుతుందో లేదో అని భయాందోళనల్లో ఉన్నారన్నారు. పైపెచ్చు ఫీల్డ్‌లో పనిచేసే కార్మికులకు ఈ ఫేస్ రీడింగ్ సిస్టం సాధ్యం కాదు. ఇప్పటికే ఇన్‌స్పెక్టర్లు, మెస్త్రీలు, సెక్రెటరీలు కార్మికులపై పర్యవేక్షణ ఉన్నది. ఇది కాదన్నట్లు ఈ ఎఫ్ఆర్ఎస్. మూలంగా మస్టర్ పడకపోతే వేతనాలకు గ్యారెంటీ లేని పరిస్థితి నెలకొని వుందన్నారు. అలాగే గత సమ్మెలో రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిన డిమాండ్ల మినిట్స్ ను ఇవ్వాలని, చనిపోయిన, రిటర్మెంట్, అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు తిరిగి పనులు కల్పించాలని, పిఎఫ్ లో నెలకొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని పరిష్కరించాలని లేనిపక్షంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఫిబ్రవరి 15న టూల్ డౌన్ సమ్మె జయప్రదం చేయాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కడప జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్, సిపిఐ కడప నగర కార్యదర్శి ఎస్.వెంకటశివ, ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి. నగర అధ్యక్షుడు పిచ్చి నేని సుబ్బారాయుడు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప నగర ప్రధాన కార్యదర్శి తారక రామారావు, నగర అధ్యక్షుడు నర్సింహులు, నగర నాయకులు రాజశేఖర్, జనార్ధన్, శ్రీను వాసులు, వికాస్, బాలు, బక్కా రాజేష్, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మల్లికార్జున, చేతివృత్తుల జిల్లా నాయకురాలు భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.

జీతాలు,పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే ఉద్యమం తప్పదు: ఎస్టీయు

విశాలాంధ్ర- పోరుమామిళ్ళ: రాష్ట్రంలోని లక్షలాది మంది ఉద్యోగ, ఉపాధ్యా యులకు సంబంధిం చిన నెలవారీ జీతాలు, పెండింగ్ బిల్లుల చెల్లింపులో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య ధోరణి వీడకపోతే ఉద్యమం చేపట్టక తప్పదని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి తెలిపారు. బుధవారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ కె.పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీన చెల్లించాల్సిన జీతాలు, ఎపుడు పడతాయో కూడా తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొనడం బాధాకరమన్నారు. సకాలంలో జీతాలు అందక సగటు వేతనజీవులు పడే అవస్థలు అన్నీ ఇన్నీ కావన్నారు.అదేవిధంగా ప్రతి నెల జీతాలనుండి మినహాయించి పొదుపు చేసుకున్న జిపీపిఎఫ్, ఎపిజిఎల్ఐ లోన్లు, ఫైనల్ పేమెంట్ల కోసం ధరఖాస్తు చేసుకుంటే,నెలల తరబడి చెల్లింపులు చేయకపోవడంతో ఉద్యోగులు పొదుపు చేసుకున్న సొమ్ముపై పలు అనుమానాలు నెలకొన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సకాలంలో జీతాలు,అరియర్ బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం సిపియస్‌ను రద్దు చేసి, ఓపియస్‌ను ప్రవేశపెట్టాలే తప్ప, జిపియస్ లాంటి ప్రత్యామ్నయాలను అంగీకరించే ప్రసక్తేలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.బాలరాజు, వాకా చంద్రశేఖర్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి, రాజగోపాల్ మండల శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు క్రిష్ణారెడ్డి, సుబ్రమణ్యం, శ్రీనివాసులు, రఘురామిరెడ్డి, కోకన్వీనర్ వెంకటసుబ్బయ్య, మండల బాధ్యులు వెంకటరామయ్య, గురయ్య, అబ్దుల్ హుసేన్, రంగారావు, బాలచంద్ర, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్.ఆర్.సి.సి.ఐ ప్రొద్దుటూరు డివిజన్ మహిళా చైర్పర్సన్‌గా భారతి

విశాలాంధ్ర-కడప రూరల్ : మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ప్రొద్దుటూరు డివిజన్ మహిళా చైర్పర్సన్‌గా ప్రొద్దుటూరు రామేశ్వరంకు చెందిన తిరువీధుల భారతి నియమితులయ్యారు. హెచ్.ఆర్.సి.సి.ఐ నేషనల్ చైర్మన్ సింగమాల వెంకటరమణయ్య బుధవారం నగరంలోని ప్రకాష్ నగర్‌లో ఉన్న హెచ్ఆర్సిసిఐ ప్రధాన కార్యాలయంలో నియామకపత్రం అందజేశారు. జాతీయ చైర్మన్‌కు పూలబొకే అందజేసి భారతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్వీ రమణయ్య మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణే ధ్యేయంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, నెల్సన్ మండేలా, మదర్ థెరిసా స్ఫూర్తితో తాము పని చేస్తున్నామన్నారు. ఎక్కడ మానవ హక్కులకు విఘాతం కలిగితే అక్కడ తాము ఉంటామన్నారు. మానవ హక్కుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిది అన్నారు. ఎక్కడైనా మానవ హక్కుల ఉల్లంఘన సంఘటనలు జరిగితే హెచ్ఆర్సిసిఐ సభ్యుల దృష్టికి తీసుకురావాలన్నారు. మహిళా సమస్యల పరిష్కారానికి కూడా కృషి చేయాలని నూతనంగా నియమితులైన చైర్పర్సన్ భారతికి సూచించారు.అనంతరం భారతి మాట్లాడుతూ తనను ప్రొద్దుటూరు డివిజన్ మహిళా చైర్పర్సన్ నియమించిన జాతీయ చైర్మన్ ఎస్వీ రమణయ్యకు, తన నియామకానికి సహకరించిన బోర్డు డైరెక్టర్ డి.శ్యామ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ సంస్థ బోర్డు డైరెక్టర్ డి.శ్యామ్, స్టేట్ ముస్లిం మైనార్టీ చైర్మన్ షఫీ అహ్మద్, జిల్లా సెక్రెటరీ కానాల ప్రవీణ్ కుమార్, ప్రొద్దుటూరు డివిజన్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి,టి. రాము తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి గెలుపునకు కృషి: సీపీఐ

విశాలాంధ్ర- పులివెందుల: వచ్చేనెల మార్చిలో నిర్వహించనున్న శాసన మండలి ఎన్నికల్లె పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, అలాగే పట్టభద్రుల ఎమ్మెల్సీ పోతుల నాగరాజుల గెలుపునకు కృషి చేస్తున్నట్లు సీపీఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాములు, తొండూరు మండల కార్యదర్శి మిద్దె మురళీలు పేర్కొన్నారు. పులివెందుల, తొండూరు మండలాల పలు ప్రాంతాలలో బుధవారం వారు నరసింహారెడ్డి, నాగరాజుల తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి విద్యార్థి సంఘ నేతగా సమస్యలపై ఉద్యమిస్తూ, ప్రభుత్వ ఉపాధ్యాయునిగా 28 ఏళ్లపాటు పనిచేసి, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నేతగా ఎదిగి అన్ని రకాల మేనేజ్మెంట్లకు చెందిన అధ్యాపకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎనలేని పోరాటాలు కొనసాగించారన్నారు. ఎవరు అధికారంలో ఉన్న తటస్థంగా నిర్మాణాత్మకంగా ఉంటూనే నిర్మోహమాటంగా ఉపాధ్యాయ సమస్యలను ఎత్తి చూపగల ధైర్య శాలి కత్తి నరసింహారెడ్డి అని కొనియాడారు. ఇలాంటి ప్రజా ఉద్యమ నేతలను మరోసారి శాసనమండలిలో గళం వినిపించడానికి ఈ ఏడాది మార్చి నెలలో జరగబోయే పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్లో కత్తి నరసింహారెడ్డికి ఓటు వేసి భవిష్యత్తు కర్తవ్యానికి పునాదిగా నిలవాలన్నారు. అదేవిధంగా పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎలక్షన్లో పట్టభద్రుల అభ్యర్థిగా పోతుల నాగరాజులు పోటీ చేస్తున్నారన్నారు, నాగరాజు కూడా సామాజిక ఉద్యమ నేత విద్యార్థి దశ నుంచే అనేక పోరాటాలు నిర్వహించి, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి జైలు జీవితాలు గడిపిన ఉద్యమ నాయకుడన్నారు. గత 32 సంవత్సరాలుగా అనేక ప్రజా ఉద్యమా లలో భాగస్వాములై ప్రజా ఉద్యమాల నిబద్ధతుడుగా ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిని సైతం వదులుకుని సామాజిక పోరాటానికి జీవితాన్ని అంకితం చేసిన పోతుల నాగరాజును పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉపాధ్యాయ,పట్టభద్రుల లోకానికి పిలుపునిచ్చారు.

బాబాయ్-అబ్బాయ్‌లు ఇద్దరు పోటీ చేయండి

విశాలాంధ్ర- కొండాపురం: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ నుంచి బాబాయ్, టీడీపీ నుంచి అబ్బాయి ఇద్దరూ పోటీ చేయాలని జమ్మలమడుగు ఎమ్మెల్యే డా.సుధీర్ రెడ్డి సవాల్ విసిరారు. బుధవారం సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, కార్యకర్తల సమావేశం చౌటపల్లె గ్రామంలోని కమ్యూ నిటీ హాల్ నందు మండల స్థాయి సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యం అని అలాగే ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎక్కడా లేని విధంగా జమ్మల మడుగులో వింత రాజకీయం నడుస్తుందని బీజేపీకి అదే నాయ కులు వెల్తారని, టీడీపీ కార్యక్రమాలకు అదే నాయకులు వెల్తారని ఎద్దేవా చేశారు. ఇక్కడా ఫ్యాక్షన్ చరిత్ర లేకుండా అభివృద్ధి వైపు నియోజికవర్గాన్ని ముందుకు తీసుకువెలుతుంటే కొందరు రాజకీయ స్వార్ధంతో ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చిన ప్రతి కార్యకర్త నాకు అన్నదమ్ములై, అక్కచెల్లెలై అండగా ఉన్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీదేవి, జడ్పీటీసీ భారతి, గండ్లూరు నారాయణరెడ్డి, చౌటిపల్లె లింగేశ్వరరెడ్డి, జగదీష్‌రెడ్డి, ఓబన్నపేట ప్రతాప్‌రెడ్డి, అనంతపురం పెద్దిరెడ్డి, పొట్టిపాడు రాజారెడ్డి, డా.నవజ్యోత్ రెడ్డి, కోడూరు ఎంపీటీసీ రామమునిరెడ్డి, సామలూరు సర్పంచ్ రాఘవేంద్రారెడ్డి, బుక్కపట్నం అశోక్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఓబన్నపేట సర్పంచ్ గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కుల కోసం నిరంతర పోరు: ఎమ్మార్పీఎస్

విశాలాంధ్ర- పులివెందుల: మహిళల హక్కుల కోసం నిరం తర పోరు సాగిస్తామని ఎమ్మార్పీఎస్ నాయకు లు స్పష్టంచేశారు. ఆ మేరకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్యమాదిగ, చర్మడప్పు కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణంమాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ కృష్ణమూర్తిమాదిగలు మాట్లాడుతూ ఈ నెల 20 తేదీ నుంచి ఓ మహిళా మేలుకో అను కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. మహిళలకు ఏపీ ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో 13వ తారీఖున అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహిళల ఆందోళన, 20 తారీకున అన్ని మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుటపెద్ద ఎత్తున మహిళల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు, 27 వరకు గ్రామ గ్రామాన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళల సంబరాలు నిర్వహిస్తామన్నారు. సవరణ చట్టం 400 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం గర్భిణీ స్త్రీల పోషణకు ప్రభుత్వం నెలకు 3000 రూపాయలు ఆర్థిక సాయం అందించాలని, కన్నతల్లి పథకం కింద బాలికకు రెండు లక్షల రూపాయల ఫిక్స్ రూపంలో ప్రభుత్వం డిపాజిట్లు చెల్లించడంతో పాటు వ్యవసాయ కూలి మీద జీవనం చేసే ప్రతి మహిళకు అసైన్మెంట్ కమిటీ ద్వారా ప్రభుత్వ మూడెకరాల భూమి పంపిణీ చేయాలన్నదే తమ డిమాండ్ అన్నారు. అలాగే 50 సంవత్సరాలు దాటిన పురుషునికి 40 సంవత్సరాలు దాటిన స్త్రీకి ఇద్దరి కూడా పెన్షన్ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.ఈ డిమాండ్ల సాధించేంతవరకు ఎమ్మార్పీఎస్ తో పాటు అరుంధతి మాదిగ మహిళా సమాఖ్య మరి కొన్ని అనుబంధ సంఘాలు కలుపుకొని మహిళ ప్రజా ఉద్యమం నిర్మించబోతున్నామన్నారు.

అంగరంగ వైభవంగా ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలు

ఏప్రిల్ 5న స్వామివారి కల్యాణం- సీఎంచే పట్టు వస్త్రాల సమర్పణ: టీటీడీ జేఈవో వీరబ్రహ్మం

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 30వ తేదీ నుంచి అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని టీటీడీ జేఈవో శ్రీ వీరబ్రహ్మం చెప్పారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై బుధవారం ఆయన అధికారులతో కలసి క్షేత్రస్థాయిపరిశీలన, సమీక్ష జరిపారు. అనంతరం జేఈవో మీడియాతో మాట్లాడారు. మార్చి 30వ తేదీ సాయంత్రం అంకురార్పణతో శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఏప్రిల్ 5వ తేదీ శ్రీ కోదండరాముడి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో ఇప్పటికే సమీక్ష జరిపి అనేక సూచనలు చేశామన్నారు. బ్రహ్మోత్సవాలకు, స్వామివారి కల్యాణానికి హాజరయ్యే భక్తులకు ఏ అసౌకర్యం కలగకుండా, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. నెలరోజుల ముందు నుంచే టీటీడీ ఈ పనులను ప్రారంభించిందని శ్రీ వీరబ్రహ్మం తెలిపారు. కల్యాణోత్సవం సందర్భంగా ఏర్పాటు చేయాల్సిన గ్యాలరీలు, వాటిలోకి భక్తులను అనుమతించాల్సిన విధానం, భక్తులకు తాగునీరు, అన్నప్రసాదాల పంపిణీ ఏర్పాట్లపై సమీక్ష జరిపామన్నారు. గ్యాలరీల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈసారి మరింత మెరుగైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. కల్యాణ వేదిక అలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా భక్తులను ఆకట్టుకునేలా నిర్వహిస్తా మన్నారు. కల్యాణానికి హాజరయ్యే భక్తులందరి కీ ముత్యాల తలంబ్రాలు అందేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. టీటీడీ ఈవో శ్రీ ఎవి ధర్మారెడ్డి రెండు వారాల్లో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. టీటీడీ చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు విద్యుత్ విభాగం ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఆలయ డిప్యూటీ ఈవో నటేష్ బాబు, డిప్యూటీ ఈవోలు శ్రీ గుణభూషణ్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, ఈఈ సుమతి, అదనపు ఆరోగ్యాధికారి డాక్టర్ సునీల్ కుమార్, డిఎఫ్ఓ శ్రీనివాస్, గార్డెన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎలక్ట్రికల్ డిఈ చంద్రశేఖర్, ప్రచురణల విభాగం ప్రత్యేకాధికారి రామరాజు పాల్గొన్నారు. అంతకు ముందు జేఈవో వీరబ్రహ్మం రాజంపేట లోని 108 అడుగుల తాళ్ళపాక అన్నమాచార్య విగ్రహం ఆవరణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.

11నుంచి అందుబాటులోకి కూరగాయల మార్కెట్

విశాలాంధ్ర- పులివెందుల: ఈ నెల 11వ తేదీ శనివారం నుంచి కూరగాయల మార్కెట్‌ను ప్రజలకు అందుబాటు లోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్‌లు స్పష్టంచేశారు. నూతనంగా ఆధునిక వసతులతో చేపట్టిన కూరగాయల మార్కెట్‌ను బుధవారం వారు పరిశీలించారు. వారు మాట్లాడుతూ కూరగాయల మార్కెట్ పరిశుభ్రతంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటామని, ఆ దిశగా వ్యాపారులకు సూచించామన్నారు. అలాగే మార్కెట్ మార్పు ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వారు వైఎస్సార్ మెమోరియల్ పార్కును పరిశీలించారు. కార్యక్రమంలో నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ఆటో ఆన్ ఆఫ్ స్ట్రీట్ లైట్ స్విచ్‌లు ఏర్పాటు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గౌరవ శాసన మండలి సభ్యులు డిసి గోవిందరెడ్డి, బద్వేల్ శాసనసభ్యులు డాక్టర్ సుధమ్మ ప్రతి పంచాయతీలోనూ పగలు కూడా వెలుగుతున్న స్ట్రీట్ లైట్లను చూసి ఇందుకు సరైన పరిష్కారం చూడాల్సిందిగా రంగసముద్రం సర్పంచి చిత్తా రవి ప్రకాష్ రెడ్డికి సూచిం చారు. అందుకు స్పందించిన సర్పంచ్ ఇంటర్నెట్లో పరిశోధించి పగలు ఆటోమేటిగ్గా ఆగిపోయే విధంగా కొన్ని స్విచ్‌ను కొనుగోలు చేసి ప్రయోగాత్మ కంగా కొద్ది రోజులు పరిశీలించారు.

ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న పుట్టా

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బ్రహ్మంగారి మఠం మండలం రేకులకుంట పంచాయతీ బోగాదిపల్లి గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో మైదుకూరు టీడీటీ ఇంచార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. రేకులకుంట గ్రామంలో ఇంటింటికి తిరిగి వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే అని, అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన వైకాపా నియంత పోకడలతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని అన్నారు. రోజుకొక ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలపై ఆర్థిఖ భారాలను మోపుతూ, పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారని అన్నారు. ఎన్నికలకు ముందు ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి నేటికి నాలుగు సంవత్సరాలు అవుతున్నా ఎన్ని ఉద్యోగాలు కల్పించారో నిరుద్యోగ యువతకు సమాధానం చెప్పాలని డిమాండ్‌చేశారు. వైకాపా నాయకులు ధన దాహానికి కొత్త పరిశ్రమలకు రాష్ట్రాన్నికి రాకపోగ, జే-ట్యాక్స్ భయంతో ఉన్న పరిశ్రమలు కూడ పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రేకులకుంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ కమిటీ, తేదేపా పార్టీ బి.మఠం మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, రమణారెడ్డి, పెరుగువీరయ్య తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్స్‌ను పునరుద్ధరించాలి: ఇన్సాఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : కేంద్ర ప్రభుత్వం ముస్లింలను విద్యాపరంగా అభివృద్ధి కోసం మౌలానా అబుల్ కలాం ఆజాద్ పథకం కింద ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు నేషనల్ ఫెలో షిప్‌లను పునరుద్ధరణ చేయాలని, వక్ఫ్ బోర్డు ఆస్తులు కాపాడాలని బుధవారం కడప జిల్లా పర్యటనకు వచ్చిన జాతీయ మైనార్టీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షహజాదికి రోడ్లు భవనాలు అతిథి గృహంలో ఇన్సాఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కేసీ. బాదుల్లా, ఎస్. షరీఫ్, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.బాబు, నగర అధ్యక్ష కార్యదర్శులు షాజహాన్, యస్ మైనుద్దీన్‌లు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2022-2023 సం మైనారిటీల కోసం బడ్జెట్ కేటాయింపులు కూడా 160 కోట్ల నుండి 10 కోట్లకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం తగ్గించిందన్నారు. జిల్లాలో అనేక వక్ఫ్ ఆస్తులు ఆక్రమణ కు గురవుతున్నాయని ఆక్రమణదారుల నుండి భూమిని స్వాధీనం చేసుకోవడానికి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని నగరంలో కొంతమంది రాజకీయ నాయకులు పొరుగున ఉన్న రామకృష్ణ పాఠశాల మాజీ కరస్పాండెంట్ కుమారుడు సుబ్రహ్మణ్యంతో కుమ్మక్కయ్యారు. భూమిని లాక్కోవడానికి ప్రయత్నించడం అనేది చాలా సంబంధిత హజరత్ రఖీబ్ షావలి దర్గా యొక్క భూమికి సంబంధించిన 5.75 సెంట్లు కాపాడాల్సిన స్థానిక అధికారులు సహకరించడం లేదన్నారు. కడప నుండి హజ్ యాత్రికుల సౌకర్యార్థం కోట్ల రూపాయలు వెచ్చించి పూర్తి అయిన హజ్ భవన్ ప్రారంభిస్తే జాతీయ విమానాశ్రయాన్ని కడప విమానాశ్రయంగా గ్రేడింగ్ చేయడానికి తగిన చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలకు వివాహాలకు అమలు చేసే దుల్హన్ పథకాన్ని విద్యార్హతతో తప్పనిసరిగా పదో తరగతి పాస్ అయి ఉండాలనే నిబంధనను సడలించి అమలు చేయాలని మనవి. ముస్లిం మైనార్టీలకు సబ్ ప్లాను రూపొందించి అమలు చేసి మైనార్టీ కార్పొరేషన్ ద్వారానే సబ్సిడీ రుణాలు ఇచ్చేటట్లు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలు, కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేసి, ప్రధానమంత్రి 15 సూత్రాల కార్యక్రమాన్ని ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



గృహ నిర్మాణ పనులపై తప్పుడు నివేదికలు

జిల్లా అధికారులను మోసగించిన వైనం- కలెక్టర్ ఆదేశాలతో క్షేత్రస్థాయి పరిశీలన
వెలుగులోకి వచ్చిన అవకతవకలు- పూర్తి వివరాలతో కలెక్టర్‌కు నివేదిక

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలో ప్రొద్దుటూరు రోడ్డులోని జగనన్న లే అవుట్ కాలనీలో నిర్మితమవుతున్న గృహాలకు సంబంధించి గృహ నిర్మాణశాఖ అధికారులు, సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు జిల్లా ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించిన వైనం ఇది..ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. సకాలంలో పనులను పూర్తి చేసి పేదవారి సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం గృహ నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించి ఆ మేరకు జిల్లా కలెక్టర్ మొదలు క్షేత్రస్థాయిలో పలువురిని బాధ్యులుగా చేస్తూ ఒత్తిడి తెస్తున్న విషయం కూడా బహిరంగమే. ఈ నేపథ్యంలో ఇక్కడ టిడ్కో గృహ సముదాయాలతో పాటు సుమారు 400 పక్కా గృహాలు నిర్మాణంలో ఉన్నాయి. లబ్దిదారుల వద్ద నుండి కూడా కొంత మొత్తాన్ని స్వీకరించి సంబందిత శాఖల అధికారులే ప్రైవేటు కాంట్రాక్టర్ల ద్వారా వాటి పనులను చేయిస్తున్న నేపథ్యం ఉంది. ప్రభుత్వ రికార్డుల ప్రకారం జిల్లాలో ఎర్రగుంట్ల పురపాలిక ప్రథమస్థానంలో ఉందంటూ ఇది వరకే ఉన్నతస్థాయి అధికారుల నుండి ప్రశంసలు పొందిన వైనాలను మనం చూశాం. అయితే క్షేత్రస్థాయిలో ఇందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. గృహ నిర్మాణశాఖ అధికారులు, సచివాలయాల ఇంజనీర్లు తప్పుడు నివేదికలతో గృహ నిర్మాణం పనులు వేగవంతంగా కొనసాగుతున్నట్లు ఉన్నతాధికారులకు సమాచారం ఇస్తూ వస్తున్నారు. గృహ నిర్మాణాలు బిబిఎల్(బిలో బేస్‌మట్ లెవల్) బిఎల్ (బేస్‌మట్ లెవెల్), ఆర్‌ఎల్ (రూఫ్‌లెవెల్) అనే ప్రాతిపదికన పనులను వర్గీకరిస్తారు. అయితే ఇక్కడి ఉద్యోగులు బిబిఎల్ పనులను బిఎల్‌గాను బిఎల్ పనులను ఆర్‌ఎల్ స్థాయిలో పనులు కొనసాగుతున్నట్లు తప్పుడు నివేదికలు ఇచ్చి ఆ మేరకు బిల్లులు మంజూరయ్యేలా చేయగలిగారు. సుమారుగా 50 నుండి 70లక్షల వరకు బిల్లులు ప్రభుత్వం నుండి స్వీకరించినట్లు తెలుస్తోంది. మరి ఈ నిధులు గృహ లబ్దిదారుల ఖాతాల్లోకి చేరాయో లేక దారి మళ్లాయో అన్న ప్రశ్న ఉదయిస్తోంది. ఈ వ్యవహారం ఎలాగోలా సాక్షాత్తు జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో బుధవారం గృహ నిర్మాణశాఖ పీడీ కృష్ణయ్య క్షేత్రస్థాయి పరిశీలనకు ఇక్కడికి వచ్చారు. లే అవుట్‌లోని ప్రతి ప్లాట్ వద్దకు వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు. వాటి వివరాలను నమోదు చేసుకున్నారు. ఆయన వెంట గృహ నిర్మాణశాఖ డీఈ విజయబాబు, రాష్ట్ర గృహ నిర్మాణశాఖ డైరెక్టర్ వై.వి.డేవిడ్ కూడా ఉన్నారు. వీరికి ఇక్కడ విస్తుగొలిపే నిజాలు బహిర్గతమయ్యాయి. ప్రోగ్రెస్ పేరిట జిల్లా ఉన్నతాధికారులను సైతం తప్పుదోవ పట్టించినట్లు వీరు నిర్ధారణకు వచ్చారు. ప్రభుత్వాన్ని సైతం మోసగించి బిల్లుల విడుదలకు చర్యలు తీసుకున్నారని వారు గ్రహించారు. నిర్మాణం పనుల వ్యవహారంలో వాస్తవాలను దాచి ప్రోగ్రెస్‌ను చూపడం అధికారులను, ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించడమేనని వారు అంటున్నారు. ఇక్కడి విషయాలను వెంటనే నివేదిక రూపంలో పీడీ కృష్ణయ్య జిల్లా కలెక్టర్‌కు సమర్పించ నున్నా రు. ఈ సందర్భంగా డీఈ విజయబాబు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పీడీ కృష్ణయ్య ఇక్కడికి రావడం జరిగిందన్నారు. జరిగిన పనులకు చూపిన ప్రోగ్రెస్‌కు భారీ వ్యత్యాసం ఉందన్నారు.

గతంలోనే హెచ్చరించా - డైరెక్టర్ డేవిడ్: కాగా ఇక్కడి పనుల్లో కొనసాగుతున్న అవకతవకలపై తాను గతంలోనే సంబందిత అధికారులను, సిబ్బందిని హెచ్చరించినప్పటికీ వారి వైఖరిలో మార్పు లేదని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ డైరెక్టర్ వైవి డేవిడ్ అన్నారు. బుధవారం జరిగిన కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్‌లో తాను కూడా పాల్గొన్నానని ఆయన చెబుతూ ఇక్కడ విస్తు గొలిపే వాస్తవాలు బహిర్గ తమయ్యాయని స్పష్టం చేశారు. గృహ నిర్మాణాలకు సంబంధించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సొంత జిల్లాలోనే ఇలాంటి అవకతవకలు కొనసాగుతుండడం దురదృష్టకరమన్నారు. ఇలాగైతే తాము ముఖ్యమంత్రికి ఏం సమాధానం చెప్పగలమని ఆందోళన వ్యక్తం చేశారు. కాగా పీడీ కృష్ణయ్య క్షేత్రస్థాయి పరిశీలనలో మున్సిపల్ కమీషనర్ జగన్నాథ్, ఏఈ సందీప్, హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, వర్క్‌ఇన్‌స్పెక్టర్లు కూడా పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం: సీఐ రాజు

విశాలాంధ్ర-పులివెందుల: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని సీఐ రాజు పేర్కొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బుధవారం పోలీసులు యోగాసనాలు చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం ద్వారా మానసిక రుగ్మతలు తొలగిపోతాయన్నారు. అలాగే మానసిక ఒత్తిడిని కూడా జయించవచ్చన్నారు. పోలీసుల విధులు ప్రతిరోజు ఒత్తిడితో కూడి ఏంటాచపి. అందుకే ఒత్తిడిని జయించేందుకు ప్రతిరోజు ఉదయం గంటసేపు యోగ, ధ్యానం అలవాటు చేసుకోవాలని పేర్కొన్నారు. యోగా చేయ డం వల్ల మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యపరంగా ఎటు వంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు చిరంజీవి, హుసేన్, ఏఎస్ఐ చంద్రశేఖర్ స్వామి, రామచంద్రయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జేఈఈలో పులివెందుల విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: జేఈఈ మెయిన్స్‌లో పులివెందుల విద్యార్థి ప్రతిభ చూపారు. 2023 సంవత్సరంలో విడుదలైన ఫలితాలలో 99.95శాతం సింహాద్రిపురం మండ లం కాంబ ల్లికి చెందిన ఎం ప్రశాంత్ కుమార్ రెడ్డి సత్తా చాటారు. ఈ సందర్భంగా పులివెందులలోని శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం ప్రతిభను కనబర్చిన తమ విద్యార్థి ప్రశాంత్ రెడ్డిని బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎమ్ రమణయ్య, ప్రిన్సిపాల్ వంద నలు మాట్లాడుతూ ప్రతిభకు మార్కులు మాత్రమే ప్రామాణికం కాదని వారి ప్రతిభకూడా ముఖ్యమేనన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో జేఈఈ మెయిన్స్ లో అత్యధికంగా విద్యార్థులు పర్సంటైల్ సాధించిన విద్యా సంస్థగా శ్రీ చైతన్య విద్యా సంస్థలు నిలిచాయని తెలిపారు ఈ కార్య క్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ మురళీధర్ పాఠశాల డీన్ శివకుమార్,ప్రైమరీ ఇన్చార్జ్ విజిత, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ అంజన, పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

గృహప్రవేశ వేడుకలో ఎమ్మెల్యే సుధీర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలో బుధవారం జరిగిన గృహ ప్రవేశ వేడుకలో స్థానిక ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, తిప్పలూరు సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఎస్.పుల్లారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పొన్నా శీను తదితరులు పాల్గొని గృహ యజమాని శివవర్ధన్‌రెడ్డికి శు భాకాంక్షలు తెలిపారు. వేడుకలో భాగంగా జరిగిన పూజలలో వీరు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కార్యక్రమానికి హాజరైన వారితో వ్యవసాయ పంటల దిగుబడులపై చర్చించారు. ముఖ్యంగా బుడ్డశనగ పంట దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేయడం కనిపించింది.

కృష్ణమూర్తికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరులో ఇటీవల అనారోగ్యంతో ఉన్న పేద ఆర్యవైశ్య కుటుంబీకులు వంకదార కృష్ణ మూర్తి ని పరామర్శించి అతని కుటుంబానికి 20 ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన మైదుకూరు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్తా ఈ కార్యక్రమంలో యలవలి హరికిషన్ దొంతు వెంకట సుబ్బయ్య పెండెకంటి సంజీవ్ ఎలిశెట్టి ప్రసాద్ సీకాకోళ్ల వెంకటేశ్వర్లు డివి రత్నం పల్లె వెంకటేశ్వర్లు మలిపెద్దు హరి పెరురు రాము చిలంకురి మారుతి సీకాకోళ్ల గోపాల్ అయ్యపుశెట్టి సురేంద్ర పాలూరి చంద్ర పాల్గొన్నారు.

విలేకరికి చేయూత

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మండలంలో ఆంధ్రజ్యోతి పత్రికలో పనిచేసే పాత్రికేయుడు మల్లేష్‌కు తన ఆరోగ్య రీత్యా షుగర్ కారణము వల్ల ఎడమ కాలును వైద్యులు తొలగించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు అభిమానానికి మంచి పేరు కలిగిన వ్యక్తిగా గుర్తింపుగలిగిన వ్యక్తిగా జర్నలిస్ట్ మల్లేష్‌కి కడప జిల్లా జర్నలిస్ట్ సీనియర్ కరస్పాండెంట్ జైపాల్ ఆధ్వర్యంలో బుధవారం సిద్దవటం మండల తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో తహసీల్దార్ శంకర్రావు, డిప్యూటీ తాసిల్దార్ రాజేష్ కుమార్, ఎంపీడీవో పులిరాంసింగ్, జర్నలిస్టు జైపాల్ చేతికర్రలు, 10కిలోల బియ్యం బస్తాలు పాత్రికేయులు మల్లేష్‌కి అందించారు.

జగన్‌కు నిరుపేదల ఉసురు తగులుతుంది

విశాలాంధ్ర-వేంపల్లె: ముఖ్యమంత్రి జగన్‌కు నిరుపేదల ఉసురు తగలడం ఖాయమని టీడీపీ నాయకులు శపించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం టీడీపీ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ఎండి షబ్బీర్, జిల్లా ఉపాధ్యక్షుడు బోరెడ్డి జగన్నాథ్ రెడ్డిలు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఎన్టీఆర్ గృహకల్ప పథకం కింద 2014 నుంచి 2018 వరకు దాదాపు కొన్ని లక్షల మందికి ఇల్లు నిర్మించి వాటికి బిల్లులు కూడా చెల్లించారన్నారు. 2018-19 చివర గా మంజూరైన 80వేల పక్కా గృహాలు నిరుపేదలు ఇల్లు మంజూరు అయ్యాయన్న ఆశతో అప్పులు చేసి మరి గృహాలు నిర్మిం చుకున్నారన్నారు. కానీ ఇప్పుడు ఆ బిల్లులు రాక ప్రజలు అప్పుల మీద వడ్డీలు అధికమై ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, పూలబక్షు, తిప్పారెడ్డి, పివి రమణ, గోటూర్ నాగభూషణం, దొంతు సుమన్, షేక్ ఇలియాస్, మాబు షరీఫ్ పాల్గొన్నారు.

కుష్టు నివారణపై అవగాహన

విశాలాంధ్ర- వల్లూరు : కుష్టు వ్యాధి నివారణపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరిగా ఉండాలని జిల్లా అడిషనల్ డీఎంహెచ్వో ఖాదరవల్లి అన్నారు. బుధవారం పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు ఆధ్వర్యంలో ఆదర్శ పాఠశాల విద్యార్థులకు కుష్టు వ్యాధిపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు రాష్ట్రమంతటా పక్షోత్సవాలు నిర్వహిస్తున్నా మన్నారు. అందులో భాగంగా కుష్టి వ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహిం చి కుష్టు వ్యాధి నివారణకు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించామన్నారు. కుష్టు వ్యాధి వ్యాప్తి చెందదని నివారణ తప్పనిసరిగా ఉందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వేణుగోపాల్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

13న ఎస్ఐ నమూనా పరీక్ష

విశాలాంధ్ర-కడప రూరల్ : పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్సై అభ్యర్థులకు ఈనెల 13న ఏఐవైఎఫ్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న నమూనా పరీక్ష (మోడల్ టెస్ట్) అందరు సద్వినియోగం చేసుకోవాలని వెంకట సాయి కోచింగ్ సెంటర్ డైరెక్టర్ టి.దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం కోచింగ్ సెంటర్‌లో గోడ పత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పోటీ పరీక్ష అయిన నమూనా పరీక్ష వ్రాయడం వలన మెలుకువలు తెలుసుకుని సమయం వృధా కాకుండా ధైర్యంగా రాయగలుగుతారన్నారు. నమూనా పరీక్షలు రాయకపోవడం వలన అభ్యర్థులు తప్పులు చేస్తున్నారని ఓఎమ్ఆర్ షీట్ లో, బబ్లింగ్ చేయటంలో తప్పులు చేయటం సమాధానాలు తెలిసి సమయం వృధా కావడం వలన మార్కులు పోగుట్టుకుంటున్నారని ఇలాంటి వాటిని అధిగమించేందుకు నమూనా పరీక్షలు వ్రాయటం మేలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి దస్తగిరి ద్రావిడ సురేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగేంద్ర నగర కార్యదర్శి ఎమ్ చైతన్య, జాన్సన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రారెడ్డిని గెలిపించాలి

విశాలాంధ్ర- పులివెందుల టౌన్: రానున్న శాసన మండలి ఎన్నికలలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజ కవర్గ శాసన మండలి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేయనున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని పౌరసరఫరాశాఖ రాష్ట్ర డైరెక్టరు హోలు గంగాధర్‌రెడ్డి కౌన్సిలరు ఖాదర్‌లు ఓటర్లను అభ్యర్థించారు. పట్టణ పరిధిలోని 5వ వార్డులో జెండామాను వీధి, శ్రీనివాస థియేగరు వెనుక వీధి, కచేరిరోడ్డు తదితర ప్రాంతాలలో వారు శాసన మండలి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి జగన్ ఎంపిక చేయడంతో పాటు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి బలపరచారన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ఆధారంగా రవీంద్రారెడ్డి గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు లక్ష్మీనారాయణ, శ్రీ రాములు,, గంగరాజు, డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే చైర్మన్

విశాలాంధ్ర - మైదుకూరు : మైదు కూరు మున్సిపాలిటీ పరిధిలోని16 వార్డులో ప్రజలు సిసి రోడ్లతో మరియు డ్రైనేజీతో ఇబ్బంది పడుతూ ఉండడంతో మైదుకూరు నియోజకవర్గ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర సమస్యను పరిష్కరించి రోడ్లు డ్రైనేజీ వేయించి టెంకాయ కొట్టి ప్రారంభించారు. వారిని శాలువా పూలమాలతో ఎమ్మెల్యేని చైర్మన్‌ని సత్కరించిన కాంట్రాక్టర్ రమేష్ రెడ్డి ఈ కార్యక్రమంలో శ్రీమన్నారాయణ రెడ్డి, లింగన్న, మాధవ స్వామి, ఆలయ చైర్మన్ సుబ్బరాయుడు, కూసెట్టి రాయుడు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థి రవీంద్రారెడ్డి గెలుపు తథ్యం

విశాలాంధ్ర-పులివెందుల: పశ్చిమ రాయలసీమ నియోజక వర్గ శాసన మండలి వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుపు తథ్యమని 22వ వార్డు కౌన్సిలరు లక్ష్మిభార్గవి, వైసీపీ నాయకులు బాలగంగిరెడ్డి, రసూల్, చలపతి, గౌరి ప్రవీణ, ప్రదీప్‌లు ధీమా వ్యక్తంచేశారు. పులివెందుల పట్టణంలో రాఘవేంద్ర థియేటర్ ప్రాంతంలో బుధవారం రవీంద్రారెడ్డి తరుపున బుధవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభించిం దన్నారు. భారీ మెజారిటితో రవీంద్రారెడ్డి విజయం ఖాయమని వారు ఆశాభావం వ్యక్తంచేశారు.

జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి
సిద్దవటం జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్

విశాలాంధ్ర- సిద్దవటం : ఈ నెల 11న జరిగే జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ అవదగ్గ కేసుల ను కక్షిదారులు పరిష్కరించు కోవచ్చు నని సిద్దవటం జూని యర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్ తెలిపారు. సిద్దవటం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సోమవారం క్రైమ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో అన్యాయం ఎదురైతే కోర్టును ఆశ్రయిస్తారనీ విచారణ జరపకుండా ఏ కోర్టు కూడా తీర్పులు ఉత్తర్వులు జారీ చేయవన్నారు. ఇక పబ్లిక్ కోర్టులో విచారణ జరగాలంటే పోలీసు సిబ్బంది, న్యాయవాదులు రకరకాల విభాగాలు హాజరుకాక తప్పదన్నారు. వీరిలో ఎవరు అందుబాటులో లేకున్నా కోర్టు విచారణ వాయిదా వేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి ప్రక్రియ న్యాయ పాలన రీత్యా ఒక గొప్ప విధానమన్నారు. అయితే చట్టంలో ఉన్నటువంటి ఈ ప్రక్రియను అడ్డుపెట్టుకొని కొందరు న్యాయవాదులు మరియు కక్షిదారులు కోర్టుల్లో వాయిదా అడిగి కేసు జరగనీయకుండా సంవత్సరాల తరబడి పరిష్కారం కానీయక కోర్టుకు న్యాయం కోసం వచ్చిన వారి చెప్పులు అరిగేలా మరియు వాళ్ళని కోర్టు పక్షులుగా మార్చడం జరుగుతుందన్నారు. ఈ సంస్థ ద్వారా రాజీకి ఆమోదయోగ్యమైన అన్ని సివిల్ క్రిమినల్ కోర్టు కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చునన్నారు. ఇలా పరిష్కరించు కోవడం వల్ల కక్షిదారులు ఏళ్ల తరబడి న్యాయస్థానాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, అనవసరమైన వారి కోర్టు ఖర్చులను అరికట్టవచ్చునన్నారు. ఫిబ్రవరి 11వ తారీకున మండల న్యాయ సేవాధికార కమిటీ ఆవరణ, సిద్దవటం నందు జరగబోయే జాతీయ మెగా లోక్ అదాలత్ నందు తమ న్యాయవాదులతో కలిసి కక్షిదారులు హాజరై కేసులను పరిష్కరించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ, న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ మైనార్టీ కమీషన్ సభ్యురాలిని కలిసిన మైనార్టీ నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో జాతీ య మైనార్టీ కమిషన్ సభ్యులు అయిన సయ్యద్ షాహాజీని కలిసి ముస్లిం మైనారిటీ సమస్యలు దృష్టికి తీసుకుని పోయి మైనార్టీలపై జరుగుతున్న దాడులు, వక్ఫ్ ఆస్తులు ఆక్రమించిన వారిపై, ముఖ్యంగా కడప నగరం సమీపంలో ఉన్న పవిత్రమైన హాజ్‌హౌస్ గత ప్రభుత్వం 28 కోట్ల ప్రజాధనంతో హజ్ హౌస్ ను నిర్మించి ప్రారంభం చేశారు. కానీ వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ వాస్తు బాగోలేదు, ఊరు బయట ఉంది, నమూనా బాగలేదని వివిధ కారణాలు చెప్పి పవిత్రమైన హజ్‌హౌస్ నిర్వీర్యం చేసినారు. రాయలసీమ ప్రాంతంలో అలాగే నెల్లూరు ఒంగోలు ప్రాంతాలలో ముస్లిం జనాభా అధికంగా ఉండటం చేత కడప సెంట్రల్ పాయింట్ అవడం చేత అలాగే ఎయిర్పోర్టు ఉండటం వలన అప్పటి ప్రభుత్వం స్థానిక ముస్లిం ప్రజల మనోభావాలు గుర్తించి హజ్ హౌస్‌ను నిర్మించి జాతికి అంకితం చేసినారు. హజ్ హౌస్ కాపాడి ముస్లిం మైనారిటీలకు సంబంధించిన కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ షేక్ దస్తగిరి, గౌస్ బాషా, మహబూబ్ బాషా, ఆజం, అక్బర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

భూకంప మృతులకు ఎస్టీయు నివాళులు

విశాలాంధ్ర- పోరుమామిళ్ళ: పెను భూకంప ధాటికి మృతిచెందిన వేలాది మంది టర్కీసిరియా దేశ ప్రజలకు రాష్ట్రో పాధ్యాయ సంఘం (ఎస్టీయు) పోరుమా మిళ్ల రీజియన్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. బుధవారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ కె.పుల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్టీయు నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి మాట్లాడుతూ అభం శుభం తెలియని చిన్నారులు, మహిళలు నిద్రలోనే ఉండగానే సంభవించిన భూకంప ధాటికి ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఇటువంటి విపత్కర సమయంలో ప్రపంచమంతా సాయం కోసం ఎదురుచూస్తున్న ఆ రెండు దేశాలకు ఆపన్నహస్తం అందించాలన్నారు. మానవత్వంతో ఒకరికొకరు సహాయ సహకారాలు అందించు కోవాల్సిన ప్రస్తుత తరుణంలో చేతనైనంత మేర ఆ దేశాలకు సహకార మందించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని సోమిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన పల్లా రాయుడు(48) రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. వివరాల మేరకు మండలంలోని సోమిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన పల్లా రాయుడు ఆటోడ్రైవర్ గా జీవనం సాగించేవాడు. అతనికి భార్య, పిల్లలు ఉన్నారు. ఆయన గిద్దలూరు నుండి ఆటోలో లగేజి తీసుకొని వస్తూ కలసపాడు మండలం రామాపురం వద్ద ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

వైద్య సేవకు మించిన సేవలు లేవు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప అత్యాధు నిక పరికరాల తో గురిజాల స్కిన్ క్లినిక్ చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ జి పవన్ రెడ్డి కడపలో ప్రారంభించడం చాలా ఆనందదాయకమని కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శివకమించిన సేవలు లేవు వ్యాపార దృకృథమే కాకుండా మానవతాధృత్వంతో కడప ప్రజలకు అన్ని రకముల చర్మ వ్యాధులకు సంబంధించిన చికిత్స చేసి అందరి మన్నలను పొందాలని తెలిపారు. అనంతరం గురుజాల స్కిన్ క్లినిక్ చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ జి పవన్ రెడ్డి మాట్లాడుతూ పేద మధ్య తరగతి వారికి కార్పొరేట్ స్థాయిలో చర్మ వ్యాధులు చికిత్స చేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ఇండస్ట్రియల్ చైర్మన్ రాజోలి వీరారెడ్డి, చెమ్ము మియ్య పేట మాజీ సర్పంచ్ పొన్నోలు రాంప్రసాద్ రెడ్డి, ప్రముఖ డాక్టర్లు, ప్రముఖ నాయకులు, బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

మైనార్టీ ప్రజల కోసం హజ్‌హౌస్‌ను పునరుద్ధరించండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని రోడ్డు మరియు భవనాల అతిథి గృహంలో జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ షాహజాది గారిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు సానపు రెడ్డి శివకొండ రెడ్డి, నగర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు షేక్ ఇమ్రాన్ శాలువా బొకేతో సన్మానించి ఆమెకు వినతిపత్రం ఇచ్చారు. సానపు రెడ్డి శివకోండా రెడ్డి మాట్లాడుతూ మైనారిటీల పట్ల వైసిపి ప్రభు త్వానికి చిత్తశుద్ధి లేదని మైనార్టీల ఆస్తులను కాపాడడంలో ప్రభు త్వం విఫలమైందని మైనార్టీ ప్రజలకు సంబంధించిన ఆస్తులనే కబ్జాలకు గురి అవుతున్నాయని అందులో భాగంగా హజ్రత్ రహీబ్ షావలి దర్గా ఆస్తులే ఒక ఉదాహరణ అని అంతేకాకుండా మైనారిటీల పట్ల ఎంతో ప్రేమ ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హజ్ యాత్ర చేసేందుకు హజ్ హౌస్‌ను నిర్మిస్తే అది ఇప్పుడు ఈ వైసిపి జగన్ ప్రభుత్వంలో శిథిలావస్థలో చేరిందని హజ్ హౌస్ తిరిగి పునరుద్ధరించాలని జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ షాహజాదిని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, పార్లమెంట్ బీసీ సెల్ నాయకుడు నాదెండ్ల దస్తగిరి,డివిజన్ ఇంచార్జ్ గౌస్ పీర్, ఖాజా పీర్, షబ్బీర్ తదితరులు ఉన్నారు.

కుష్ఠుపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: మండల కేంద్రంలోని స్థానిక బాలయోగి గురు కుల పాఠశా లలోని విధ్యార్థుల కు బుధవారం లెప్రసీ వ్యాధిపై విధ్యార్థులకు అవగా హణ సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్ వైజర్ పుష్పరాజు మాట్లాడు తూ గత నెల 30వ తేదిన గాంధీ వర్ధంతిని పురస్కరిం చుకొని ఫిబ్రవరి 13వ తేది వరకు స్పర్శ లెప్రసీ అవగాహణ సదస్సులు నిర్వహిస్తు న్నట్లు ఆయన తెలిపారు. స్పర్శలేని, రాగి రంగు, పాలిపోయిన మచ్చలు, దురద ఉండకపోవ డం, చెమట పట్టకపోవ డం వంటి లక్షణాలతో ఉన్న మచ్చలను లెప్రసీ వ్యాధిగా గుర్తించా లన్నారు. అలాగే గురుకులంలోని విధ్యార్థులను పరీక్షించగా ఇద్దరు విధ్యార్థు లకు మాత్రమే సాధారణ పొడలు ఉన్నట్లు గుర్తించామ న్నారు. ఈ కార్యక్రమంలో బాలయోగి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మూర్తి వారి సిబ్బంది, వైద్యసిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార గ్రామీణ నీటి పారుదల సంస్థ:: కడప విభాగం

షార్ట్ టెండరు ప్రకటన

టెండర్ నోటీసు : 08/ఇఇ/ఆర్ఐసి/ కెడిపి/ 2022-23 తేది: 08-02-2023

వైఎస్ఆర్ జిల్లా యందు 47.55 లక్షల అంచనా విలువ గల వివిధ గ్రాంట్స్ క్రింద మంజూరు అయిన 05 పనుల కొరకు సీలు వేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండరు షెడ్యూలు దరఖాస్తు చివరి తేది 16.02.2023 టెండరు స్వీకరణకు చివరి తేది:23.02.2023 మ।। 3.30 గంటల వరకు .

మిగతా వివరములకు కార్యాలయ పనివేళ యందు సంప్రదించవలసినదిగా కోరడమైనది.

సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, కడప డివిజన్, కడప

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి: ఎమ్మెల్యే నవాజ్ భాష



విశాలాంధ్ర-రామసముద్రం: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ భాష వాలంటీర్లు గృహసారథులు సచివాలయ కన్వీనర్లకు సూచించారు బుధవారం ఎమ్మెల్యే నవాజ్ భాష స్థానిక జనార్ధన స్వామి ఆలయం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షే పథకాలు గ్రామ గ్రామాన ప్రజలకు వివరించాలని ఏ కుటుంబం ఎంత లబ్ధి పొందిందో వారికి తెలియపరచాలన్నారు. కష్టపడి ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు హబీబుల్లాఖాన్ ఎంపీపీ కుసుమకుమారి జడ్పిటిసి రామచంద్రారెడ్డిసింగిల్ విండోఅధ్యక్షులు కేశవరెడ్డి కన్వీనర్ భాస్కర్ గౌడ్ మాజీ సింగల్ విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఐ ప్యాక్ టీం ప్రకాష్ కోల హరినాథ్ పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు:ఎమ్మెల్యే చింతల



విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న నవరత్నాల కార్యక్రమంలో ప్రతి గడపకు సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం సచివాలయం 5 సచివాలయం 1 గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పీలేరు పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ పాత పోస్ట్ ఆఫీస్ వీధి ఉత్తరాశి వీధి ఎల్బీఎస్ రోడ్డు బివి రెడ్డి నగర్లలో విస్తృతంగా ఆయన పర్యటించారు .గడపగడపకు ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి లబ్ధిదారులైన వారికి సంక్షేమ పథకాలు ఎంత అందాయో స్వయంగా ప్రజలకు అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు .రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏ విధంగా ప్రజలకు చేరుతున్నాయని అక్కడే ఉన్న సచివాలయం సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు జడ్పిటిసి రత్నశేఖర్ రెడ్డి పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా హాయ్ అవార్డు సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి కో ఆప్షన్ సభ్యులు షఫీ కాలనీ చిన్న నాగరాజా నాయక్ అభి షబ్బీర్ మునీర్ మండల రెండవ వైస్ మండల మొదటి వైస్ ఎంపీపీ హరిత వెంకటరమణ పెద్దోడు అల్లాబక్షు శ్రీనాథ రెడ్డి జైపాల్ రెడ్డి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

లోకేష్ దృష్టికి ముస్లిం మైనార్టీల సమస్యలు

లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న పఠాన్ ఖాదర్ ఖాన్

విశాలాంధ్ర-మదనపల్లి: నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రలో రాష్ట్ర సర్పంచ్ ల సంఘం మాజీ కార్యదర్శి, టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు పఠాన్ ఖాదర్ ఖాన్ బుధవారం పాల్గొన్నారు. లోకేష్ తో కలిసి పఠాన్ ఖాదర్ ఖాన్ వేల అడుగులు వేశారు. ఈ పాదయాత్రలో రాష్ట్ర రాజకీయాల పైన చర్చించారు. ముఖ్యంగా మైనార్టీలకు సంబంధించి గత ప్రభుత్వంలో మైనార్టీలకు చంద్రబాబు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి చర్చించారు. ప్రస్తుత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ముస్లింలకు జరుగుతున్న అన్యాయాలపై బాధపడ్డారు. ఈ మూడున్నరేళ్ల జగన్ ప్రభుత్వంలో మైనార్టీల అన్ని విధాలుగా మోసపోయారని, మళ్లీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు కావాలని ముస్లిం మైనార్టీలు కోరుకుంటున్నట్లు నారా లోకేష్ తో పఠాన్ ఖాదర్ ఖాన్ తెలిపారు. 2020లో అమరావతి రాజధాని కావాలని హైకోర్టులో పిల్ వేయడం అదే కేసు సుప్రీంకోర్టులో జరుగుతోంది లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లారు. ప్రత్యేకంగా అభినందించడం పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

ఉద్యోగుల జీతభత్యాలు సకాలంలో చెల్లించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ



విశాలాంధ్ర-మదనపల్లి: ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు నెలా నెలా సక్రమంగా చెల్లించాలని, ఉద్యోగులకు రావాల్సిన వేలకోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నదని ఉద్యగ, ఉపాధ్యాయ, కార్మిక సమస్యలు ప్రభుత్వ వైఖరి మార్చుకోకపోతే ఉద్యమం తప్పదని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉద్యోగ ఉపాధ్యాయులకు కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులకు ప్రతినెలా జీతాలు చెల్లించడంలో జాప్యం జరుగుతోందన్నారు.సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మూడు నెలలుగా వేతనాలు రాక కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందన్నారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.మున్సిపాలిటీల్లో, ప్రభుత్వ ఆసుపత్రిల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఎక్కువమంది నిరక్షరాస్యులని వారికి ముఖ ఆదారిత హాజరు మినహాయింపు ఇవ్వాలని కోరారు.అంగన్వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేయాలని సుప్రీంకోర్టు కోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఆశా కార్యకర్తలకు గౌరవ వేతనం కాదు కనీస వేతనం అమలు చేయాలని, లీవులు ఇవ్వాలని కోరారు.కార్మిక సంఘాలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చించి సమస్యలు పరిష్కరించాలని కోరారు

భోజనంలో అవకతవకలు వుంటే ఉపేక్షించేది లేదు:రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మెన్

విశాలాంధ్ర-నందలూరు :మండలంలోని జ్యోతిభాపూళే గురుకుల పాఠశాల నందు దాదాపు 140 మంది విద్యార్థినులు విష జ్వరాలకు లోనవ్వడం తెలిసిన విషయమే. రైల్వే కోడూరు నందు తనిఖీలు నిర్వహిస్తున్న రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి విషయం తెలుసుకోగానే హుటాహుటిన చేరుకొని తనిఖీలు నిర్వహించారు. అనంతరం పాఠశాల నందు భోజనం, ప్రతి రోజు ఇవ్వవలసిన మెనూ, ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ప్రతి ఒక్క విద్యార్థిని నుండి లిఖిత పూర్వకంగా సమాచారాన్ని సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని రైల్వేకోడూరు, రాజంపేట, పెనగలూరు మండలాలలో తనిఖీలు నిర్వహిస్తూ నందలూరు మండలానికి విచ్చేయడం జరిగిందన్నారు. మండలాలలోని ఐసిడిసిఎల్, అంగన్‌వాడీ, రేషన్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించామని, పిల్లలకు అందవలసిన ఆరోగ్యకరమైన ఆహారాన్ని, నిబంధనలకు అణుగుణంగా నడుచుకుంటున్నారా లేదా, పేదలకు, పిల్లలకు అందవలసిన నాణ్యమైన ఆహారాన్ని అందజేయడం తమ పని అని, రాష్ట్రంలో గత పది నెలల నుండి అన్ని జిల్లాలో పర్యటించడం జరుగు తుందని అన్నారు. నిజాయితీని కాపాడేందుకే ఈ కమీషన్ వుందని, ఎవరైనా తప్పులు చేస్తే వారిపై కేసులు పెట్టేందుకు, సస్పెండ్ చేయమని సిఫార్సు చేసేందుకు, తన మన అనే తారతమ్యం లేకుండా వారిపై చర్యలు తీసుకునేందుకు సివిల్ కోర్టు కలిగిన అన్ని హక్కులు కమీషన్‌కు వుందని అన్నారు. నేషనల్ ఫుడ్ కమీషన్ యాక్ట్ ఆదేశాల ప్రకారం తాము పనిచేస్తున్నామని, అన్యాయాన్ని నిఖచ్చిగా బయటపెట్టేం దుకు కమీషన్ నడుచుకుంటుందని అన్నారు. అనంతరం విద్యార్థుల నుండి సేకరించిన సమచారాన్ని ఈ రోజు జాయింట్ కలెక్టరు వద్ద వుంచుతామని, అవకతవకలు జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లిలోని కమ్యూనిటీ ఆసుపత్రికి బుధవారం కడప ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పరిశీలించారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఉమామహేశ్వర ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఏవోలు బాలగంగాధర్ రెడ్డి ,రమేష్, గంగిరెడ్డి లు పరిశీలించారు. రిజిస్టర్లు వార్డు ఎక్స్రే గదులు ఆపరేషన్ గది, ల్యాబ్ టెక్నీషియన్ గది, కాల్పులు గది, ఈసీ చిన్నపిల్లలు తదితర టెక్నికల్ వారు పరిశీలించారు. అలాగే సకాలంలో అందిస్తున్న మందులు గురించి ఆరా తీశారు. నివేదికలు తయారుచేసి పై అధికారులు పంపిస్తున్నట్లు సిఐ రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిన్టెంట్ నీలోఫర్ బేగం సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంలోని బోస్ నగర్ ని నారాయన పాఠశాలలో బుదవారం అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫైర్ ఆఫీసర్ వెంకట్రామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, ప్రజలు అగ్ని ప్రమాదము సంభవించినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ చర్యలు సుంచించారు. ఈ కార్యక్రమంలో ఏజియం చెన్నకేశవరాజు, ప్రిన్సిపల్ ఖాదర్ వలీ, సిబ్బంది సుగుణవేణి, నందిని, యువరాజు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి,సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు:శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సంబేపల్లె మండలంలోని ఎస్ సోమవరం గ్రామం అగ్రహారం హరిజనవాడ దేవలంపేట గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విప్లవాత్మక మార్పులుతో ,ఆదర్శంగా జగన్ పాలన కొనసాగుతుందన్నారు. ఇంటింటికెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ ప్రజా సమస్యలపై ఆరా తీశారు. ఇచ్చిన హామీలలో 98 శాతం హామీలను ఇప్పటికే నెరవేర్చినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులు ఆదేశించారు. అగ్రహారంలో ముగ్గారి వరలక్ష్మి తమ పిల్లలకు జగనన్న వసతి దీవెన క్రింద రూ 21 వేలు,విద్యాదీవెన క్రింద రూ 42 వేలు లబ్ధ పొందామని తెలపగా హర్షం వ్యక్తం చేశారు. ఎస్ సోమవరం సచివాలయ పరిధిలో వివిధ పథకాల ద్వారా మూడేళ్ళలో రూ5,68,56,003 లబ్ధి పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ, సర్పంచులు ఉదయ్ కుమార్ రెడ్డి చిదంబర్ రెడ్డి, అనసూయమ్మ ఉప మండల అధ్యక్షులు పొత్తూరి రవీంద్రనాయుడు మాజీ జెడ్ పి టి సి గొర్ల ఉపేంద్రా రెడ్డి, ఎంపీడీవో నరసింహులు తహసీల్దార్ మహేశ్వరి భాయి, మాజీ సర్పంచ్ పాల వెంకటరమణ, గొర్ల రమేష్ రెడ్డి ,మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం:ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం కె.బుడుగుంటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నూతనంగా స్కిల్ హబ్ టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువ కులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పించాలని ప్రధాన ఉద్దేశంతో స్కిల్ సెంటర్లను ప్రారంభించడం జరిగిందన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత స్వయంగానే ఉపాధి పొందవచ్చున్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీలత మాట్లాడుతూ ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు మంచి అవకాశం లభించిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాల న్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముప్పాల హేమనవర్మ, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, ఉప సర్పంచ్ యజ్ఞం చంద్రశేఖర్, డి.ఎస్.డి.ఓ హరికృష్ణ, కళాశాల స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె రమేష్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు:ఎస్పీ



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారిణీ ధ్యేయంగా జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టాలని ఎస్పి హర్షవర్ధన్ రాజు దశాదిశా నిర్దేశించారు. అన్నమయ్య జిల్లా పరిధిలో వారం రోజులుగా పోలీసులు నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌పై జిల్లా ఎస్పీ బుధవారం ఆయన కార్యాలయం నుంచి సమీక్షించారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధారణ మరియు డ్రంకన్ డ్రైవ్ పై జిల్లా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు. రహదారి ప్రమాదాల నియంత్రణలో భాగంగా వారం రోజు లుగా నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ లో హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించని వారిని గుర్తించి అవగాహన కల్పించారు. స్పెషల్ డ్రైవ్‌లో 1860 ఈ చలానాలు నమోదుచేసి వారి వద్ద నుండి రూ.1,86,000/ లక్షలు జరిమానా విధించడంతో పాటు, 6డ్రంకన్ డ్రైవ్ కేసులను నమోదు చేశారని తెలియపరిచారు.

పటిష్టంగా ఆహార భద్రత చట్టాన్ని అమలు చేయాలి

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్. విజయ ప్రతాప్ రెడ్డి

- జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయ



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్. విజయ ప్రతాప్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో జాతీయ ఆహార భద్రతపై సంబంధిత అధికారులతో ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా సిహెచ్. విజయ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఈనెల 6, 7 తేదీలలో రైల్వేకోడూరు, పుల్లంపేట, పెనగలూరు, నందలూరు, రాజంపేట, లకిరెడ్డిపల్లె, సంబేపల్లి, గుర్రంకొండ మండలాలలోని చౌక దుకాణాలు, ఎంఎల్ఎస్ పాయింట్స్, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు విజిట్ చేయడం జరిగిందన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం పంపిణీ, చౌక దుకాణాల ద్వారా నిత్యవసరాల పంపిణీకి సంబంధించి అక్కడక్కడ చిన్నచిన్న సమస్యలు ఉన్నాయన్నారు. వీటిపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టి పరిష్కరించా లన్నారు. అన్నమయ్య జిల్లాలోని అంగన్వాడి సెంటర్లు, చౌక దుకాణాలు,వసతి గృహాలలోని సమస్యలను సంబంధిత అధికారులు సమన్వయంతో పరిష్కరించుకోవాలన్నారు. అనం తరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో 54 వసతి గృహాలు ఉన్నాయన్నారు. ప్రతి వసతి గృహానికి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించడం జరిగిందన్నారు. విద్యార్థు లకు ఎటువంటి సమస్యలు ఉన్నా వెంటనే ఉన్నతాధికా రులకు నోడల్ అధికారి తెలియజేసి స్కరించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య సమస్యలపై వైద్యాధికారులు తగు చర్యలు చేపట్టా లన్నారు. అంగన్వాడి కేంద్రాలు, చౌక దుకాణాలను తరచూ విజిట్ చేయడం జరుగుతుందని అధికారులందరూ జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఫుడ్ కమిషన్ సహాయ సంచాలకులు పి.సురేష్, డిఎస్ఓ రఘురాం, డీఈవో రాఘవరెడ్డి ఐసిడిఎస్ ఇంచార్జ్ పిడి ధనలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ డిడి జాకిర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర- రామాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ డీజీపీ శంకర్ ప్రతాఫ్ బాబ్జి ఆదేశాల మేరకు కడప రీజినల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఉమామహేశ్వర రావు ఆధ్వర్యంలో బుధవారం రామాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కడప విజిలెన్స్ అధికారి ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ అగ్రికల్చర్ ఆఫీసర్ బాలగంగాధర్ రెడ్డి, జిసి గంగిరెడ్డి, సి.రమేష్‌లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ రికారు లను హాస్పిటల్లో లభించే సౌకర్యాలు సేవలు సిబ్బంది వివరాలు మందుల నిలువలు వినియోగం ఆసుపత్రి సిబ్బంది పనితీరు గురించి తనిఖీ చేసి వివరాలు సేకరించినట్లు విజి లెన్స్ అధికారి రామకృష్ణ అన్నారు. తనిఖీలు విషయాలను నివేదిక రూపంలో ఉన్నతాధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు ప్రాథమిక ఆరోగ్య వైద్య డాక్టర్లు జి. విజయకుమార్. డాక్టర్ కె వినోద్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ భావాలను ప్రజలకు తీసుకెళ్లాలి



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : జనసేన పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ అభ్యుదయ భావాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిలో చైతన్యం తీసుకురావాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు గంధం శెట్టి దినకర బాబు పిలుపునిచ్చారు. బుధవారం తిమ్మిశెట్టిపల్లి గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాసంఘ టిత యాత్ర లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా దినకర మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ను సీఎం పీఠంపై కూర్చోబెట్టడంలో కీలకపాత్ర పోషించాలన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పేద, బడుగు, బలహీన వర్గా లకు అండగా నిలబడుతుందన్నారు. తిమ్మిశెట్టిపల్లి గ్రామ వాస్తవ్యులు శంకరయ్యతో విధి విధానాలపై చర్చించారు. సాయం శ్రీధర్, ఎద్దల అనంతరాయలు, చవాకుల రెడ్డిమణి, నల్లంశెట్టి కిషోర్, పగడాల రఘు తదితరులు ప్రజాసంఘటిత యాత్రలో పాల్గొన్నారు.

ప్రభుత్వ గృహానికి 5 లక్షలు ఇస్తూ సిమెంటు, కమ్మి ఇవ్వాలి

సిపిఐ డిమాండ్



విశాలాంధ్ర -చిట్వేలి : అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలంలో రైల్వేకోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, చిట్వేల్ మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క గృహానికి రూ.5 లక్షలు ఇస్తూ సిమెంటు. కమ్మి ఫ్రీగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదవారికి గృహాలు నిర్మిస్తామని చెప్పి తర్వాత మాట మార్చి నిర్మించుకోవాలని చెప్పటం సరైన పద్ధతి కాదన్నారు. ఒక్కొక్క గృహానికిరూ.1.80 లక్షలు మాత్రమే మంజూరు చేసింది. ప్రస్తుత పరిస్థితులలో బేస్ మట్టం వరకే సరిపోతున్నాయి. రెక్కాడితేగాని డొక్కాడని నిరుపేదలమైన మాకు ఇంటి అద్దె కట్టలేని మేము సొంత ఇంటికల నెరవేరు తుందనే ఆశతో ఎదురుచూస్తున్నామన్నారు. కావున ప్రభుత్వం ఒక గృహానికి రూ.5 లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జగనన్న కాలనీలో త్రాగునీరు, మురుగునీటి పారుదల, విద్యుత్ సౌకర్యం, రోడ్లు, చెత్త తరలింపు తదితర మౌలిక వసతులు కల్పించాలని వారు కోరారు.

టిడిపికి పట్టుకొమ్మలు తెలుగు యువత



విశాలాంధ్ర-గాలివీడు: తెలుగు దేశం పార్టీకి తెలుగు యువత పట్టు కొమ్మలాంటి వారని, వారు పార్టీ పటిష్టతకు ఎనలేని కృషి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి,టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు ప్రసాద్ బాబులు పేర్కొన్నారు.బుధవారం గాలివీడు మండల కేంద్రంలో తెలుగు యువత నాయకుడు అంజి ఏర్పాటు చేసిన స్వీట్ హౌంను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత శ్వసక్తితో పైకి రావడం ఎంతో ఆనందించదగ్గ విషయమని కొనియాడారు. ప్రజా సమస్యల పైన తెలుగు యువత నిరంతరం పోరాటం చేస్తున్నదని ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు వెంకటనారాయణ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, పూలు కుంట సర్పంచ్ పార్థసారథి రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మోపూరి రమణయ్య ,మాజీ సర్పంచులు మహమ్మద్ రియాజ్, చిన్నపరెడ్డి భద్రప్ప నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ సత్య రెడ్డి మాజీ వర్ఫ్ బోర్డ్ నెంబర్ మహబూబ్ బాషా,టిడిపి నాయకులు కదిరెడ్డి నాయుడు, శివప్ప నాయుడు,బండి అనీల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి ,రెడ్డప్ప రెడ్డి ,రాఘవులు,రామాంజుల్ రెడ్డి ,ఉదయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఆస్పత్రిని తనిఖీ చేసిన డిఎన్బి మెంబర్

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లి జిల్లా ఆస్పత్రిని మంగళవారం డిప్లమాటిక్ అండ్ నేషనల్ బోర్డు మెంబర్ డాక్టర్ సచిన్ ఆకస్మికంగా తనిఖీచేశారు. మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పీజీ సర్టిఫికెట్ల పంపిణీ కోసం పర్మిషన్ ఇవ్వాలని గతంలో ఆస్పత్రి ఉన్నతాధికారులు డిఎన్బి అధికారులకు దరఖాస్తు చేసు కున్నారు. ఈ క్రమంలో బెంగళూరుకి చెందిన డి ఎన్ బి నెంబర్ డాక్టర్ సచిన్ మంగళవారం మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి చేరుకుని ఆస్పత్రిలో పీజీ సర్టిఫికెట్లు పంపిణీ కోర్సు ప్రవేశపెట్టేందుకు పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ దివాకర్, వైద్యులు పాల్గొన్నారు.

శ్రీగంధంపై శిక్షణ కార్యక్రమం వాయిదా

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో జరగవలసిన శ్రీగంధంపై శిక్షణా కార్యక్రమం కృషి విజ్ఞాన కేంద్రం కలికిరి నందు ఫిబ్రవరి 10వ తేదీన ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారితో కలిసి నిర్వహించాల్సిన శ్రీగంధం సాగుపై శిక్షణా కార్యక్రమం కొన్ని అనివార్య కారణాల చేత ఫిబ్రవరి 28వ తేదీకి మార్చడం జరిగింది కావున రైతులు ఈ విషయం గుర్తించి ఫిబ్రవరి 28వ తేదీన శిక్షణ కార్యక్రమానికి హాజరుకావాలని కేవీకే కలికిరి వారు కోరుతున్నారు.

వ్యవసాయ పద్ధతులపై తమిళనాడు రైతులతో శిక్షణ

విశాలాంధ్ర-పీలేరు : స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయంలో సాగు చేస్తున్న నూతన పద్ధతులపై తమిళనాడు రైతులకు శిక్షణ అంతర్రాష్ట్ర రాష్ట్ర సందర్శన యాత్రలో భాగంగా తమిళనాడు రాష్ట్రంలోని తిరుపూరు జిల్లా రైతులు ఫిబ్రవరి 7 మరియు 8వ తేదీన కెవికె, కలికిరి ఆధ్వర్యంలోని ప్రకృతి వ్యవసాయ పంటలను సందర్శించారు మొదటగా కె.వి.పల్లెలో ప్రకృతి పద్ధతిలో మామిడి సాగు చేస్తున్న రైతు శివ గారితో కలిసి సేంద్రియ పద్ధతుల గురించి తెలుసుకున్నారు. మామిడి రైతు శివ పొలంలో పాటిస్తున్నటువంటి పద్ధతులైన అమినాల్ పిచికారి, పండు ఈగ బుట్టల ప్రాముఖ్యతను, కొమ్మ కత్తిరింపుల గురించి వివరించారు. ఫిబ్రవరి 8వ తేదీన అయ్యవారిపల్లిలో రైతు ఆనంద్ తన వరి పొలంలో ఆచరిస్తున్న సేంద్రియ పద్ధతుల గూర్చి విపులంగా వివరించారు కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రవేత్తలు నూతన రకాలు, సేంద్రియవ్యవసాయం,చిరుధాన్యాల గురించి రైతులకు వివరించారు. వర్మీకంపోస్టు, అజోల్ల, వ్యవసాయ యంత్రాలను రైతులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఐ.జ్యోతి, డాక్టర్ వై.పీరు సాహెబ్, డాక్టర్ కె.మాధురి మరియు డాక్టర్ ఏ.శ్రీనివాసులు పాల్గొన్నారు.

చెట్లు నరికేశారంటూ ఫిర్యాదు



విశాలాంధ్ర- చిన్న మండెం: సంబేపల్లి మండలంలోని శెట్టిపల్లి కస్బాకు చెందిన షేక్ మదర్ సాబ్ చెందిన అల్లనేరేడు జామ చెట్లు నరికి వేసినట్లు బాధిత రైతు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పెద్ద బిదికి రోడ్డు మార్గంలో మామిడి తోట ఆనుకొని 20 అల్లనేరేడు చెట్లు 10 జామ చెట్లు గుర్తుతెలియని వ్యక్తులు నరికేసినట్లు తెలియజేశారు. మనిషి కర్కసత్వంతో పచ్చని చెట్లు నరికి వేయడం మనిషిలోని స్వార్థానికి నిదర్శనం అన్నారు. ఇలాంటి వ్యక్తులను గుర్తించి పట్టుకోవాలని తెలియజేశారు.

నివాళులర్పించిన మదన్‌రెడ్డి అజయ్‌రెడ్డి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల పరిధిలోని రాయవరం పంచాయితీ వైస్ ఎంపీపీ కదిరిచేని రెడ్డమ్మ సోదరుడు దశదినకర్మకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గ నాయకులు గాలివీటి విజయ సాగర్ రెడ్డి (మదన్ రెడ్డి), యర్రపురెడ్డి అజయ్ రెడ్డిలు హాజరై ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఆరం రెడ్డి, మైనార్టీ సీనియర్ నాయకుడు కరీం భాషా, తారకేశ్వర్ రెడ్డి, పలువురు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పంట నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర-చిట్వేలి : చిట్వేలి మండల కేంద్రంలోని మైలపల్లి పంచాయతీ నందు పంట నమోదు చేయడం జరిగింది. ఇందులో ముఖ్యంగా వరి సాగు అరటి మరియు బొప్పాయి ఎక్కువగా సాగు చేయడం జరిగింది. అయితే ఈరోజు మైలపల్లి పంచాయతీ నందు వేసిన పంటలను నమోదు చేశారు. అందులో రైతు యొక్క పంట నమోదు దరఖాస్తు పత్రాలు తీసుకోవడం జరిగింది. ఈ పత్రాలు వారి దగ్గర నుంచి వారి యొక్క డాక్యుమెంటేషన్ తీసుకొని ముఖ్యంగా వన్ బి ఆధార్ కార్డు తీసుకోవడం జరిగింది. ఈ ఆధార్ కార్డు మరియు రైతు యొక్క పాస్ బుక్ తీసుకోవడం జరుగుతుందని అయితే రైతు దగ్గర నుంచి ఈ డాక్యుమెంటేషన్ తీసుకొని పంట నమోదు చేస్తారు ప్రతి ఒక్క రైతు తప్పకుండా చేసుకోవాలని రైతులందరికీ తెలియపరచడం జరిగింది ఈ రోజు పంట నమోదు చేయడానికి హాజరైన విఆర్వో భుజంగరావు మరియు ఉద్యాన సహాయకులు ఓబయ్య హాజం ˊయ్యారు. ఉద్యాన సహాయకులు ఓబయ్య మాట్లాడుతూ రైతులు ప్రతి ఒక్కరు పంట నమోదు చేసుకున్న తర్వాత వారికి పంట నమోదు ఇక ధ్రువీకరణ పత్రం అనేది ఇవ్వడం జరుగుతుందని దానికి ముందుగా పంట నమోదు చేసిన తర్వాత వీఆర్వో మరియు ఉద్యాన సహాయకులు రైతులు ముగ్గురు కలిసి ఈ కేవైసీ చేయడం జరుగుతుందనీ ఈ కేవైసీ చేసిన తర్వాత రైతులకు వారు ఏ పంట అయితే వేశారో వారు ఎన్ని ఎకరాలు వేశారు.ప్రతి ఒక్క రైతు పంట నమోదు యొక్క డాక్యుమెం టేషన్ ఇవ్వాలని ఈ కేవైసీ చేయించుకోవాలని తెలిపారు.

సహకార బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : సహకార సంఘం బ్యాంకు ద్వారా రైతులు ఇతరులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సహకార సంఘం జిల్లా నోడల్ ఆఫీసర్ షకీలా పేర్కొన్నారు. సహకార సంఘం 105వ వ్యవస్థాప దినం పురస్కరించుకొని లక్కిరెడ్డిపల్లి సహకార సంఘం బ్యాంకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ అన్ని బ్యాంకులు సమానంగా సహకార సంఘం బ్యాంకు ద్వారా రైతులకు ఇతరులకు రుణాలు అందిస్తామని ఆమె తెలిపారు. అలాగే వాహన రుణాలు స్వయం సహాయక సంఘ మహిళలకు 8. 30 శాతం వడ్డీ అందిస్తామన్నారు డిపాజిట్ చేసు కున్న ఖాతాదారులకు 333 రోజులుగాను అత్యధిక వడ్డీ 7. 30% అలాగే సీనియర్ సిటిజనులకు 7.80 శాతం వడ్డీ బ్యాంక్ అందిస్తుందన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ అశోక్ కుమార్ బ్యాంకు సిబ్బంది సురేష్ ఏపీఎం నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికార చైతన్య యాత్ర ముగింపు సభ కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-మదనపల్లి: బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జనవరి 26వ తేదీన పాడేరు నియోజకవర్గంలో మొదలైన బహుజన రాజ్యాధికార చైతన్య యాత్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లాలలో పర్యటిస్తూ ఈనెల అనగా ఫిబ్రవరి 20 వ తేదిన మదనపల్లిలో ముగుస్తుంది. ఈ సందర్భంగా ముగింపు సభ ఫిబ్రవరి 20 మదనపల్లి పట్టణంలోని మిషన్ కాంపౌండ్ యందు జరుగుతుందని బిఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ తెలియజేశారు. దీనికి సంబంధించిన కరపత్రాలను బిఎస్పి మదనపల్లి నియోజకవర్గ కమిటీ తో కలిసి ఆవిష్కరించారు. రాజ్యాధికార చైతన్య యాత్ర మదనపల్లి పట్టణంలోని టిప్పు సుల్తాన్ గ్రౌండ్ నుండి సాయంత్రం 4 గంటలకు భారీ ర్యాలీగా మొదలయ్యి అనంతరం మదనపల్లి పట్టణంలో లోని మిషన్ కాంపౌండ్ యందు సాయంత్రం 5 గంటలకు భారీ బహిరంగ సభతో ముగుస్తుందని తెలియజేశారు. ఈ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా బీఎస్పీ రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్ గారు మరియు రాష్ట్ర అధ్యక్షులు బి.పరంజ్యోతి గారు మరియు రాష్ట్ర కమిటీ విచ్చేస్తుందని తెలియజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఎస్పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ గారు మాట్లాడుతూ బహుజనులు ఏ రంగంలోనూ ముందుకు పోకపోవడానికి ప్రధాన కారణం రాజ్యాధికారమే అని,రాజ్యాధికారం ద్వారానే బహుజనుల అభివృద్ధి బహుజన బిడ్డల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకునే అవకాశం ఉందని,ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా బహుజన రాజ్యాధికార చైతన్య యాత్ర చేపట్టి బహుజనులలో రాజ్యాధికార చైతన్యం నింపడం కోసం బీఎస్పీ పని చేస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా మదనపల్లి పట్టణంలోకి ఈనెల ఫిబ్రవరి 20 తేదీన వచ్చే రాజ్యాధికార యాత్రలో మదనపల్లి నియోజకవర్గ బహుజన ప్రజలు ప్రజాస్వామిక వాదులంతా ఏకతాటిపై బహుజన రాజ్యాధికార యాత్రకు సంబంధించిన ర్యాలీ మరియు ముగింపు సభకు విచ్చేసి సభను విజయవంతం చేయాల్సిందిగా విన్నవించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మదనపల్లి నియోజకవర్గ అధ్యక్షులు సహదేవ, జిల్లా ఇన్చార్జి బాలాజీ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పునీత్, జిల్లా సెక్రటరీ శ్రీనాథ్, నియోజకవర్గ నాయకులు రమణ,శివ, శ్రీనివాసులు, మహేష్,సురేష్, పెద్దోడు, హరీష్,ప్రశాంత్, కిరణ్,దేవి తదితరులు పాల్గొన్నారు.

ఐదులీటర్ల సారాయి స్వాధీనం, ఒకరు అరెస్ట్ కేసు నమోదు

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు మండలం, రెగల్లు పంచాయతీ, బోయపల్లి గ్రామము నకు పోవు క్రాస్ రోడ్ వద్ద దాడులు చేయగా వెంకటరమణ అను అతను వద్ద 05 లీటర్ల సారాయి కలిగి ఉండగా అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని పీలేరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ. వై. గురుప్రసాద్ తెలిపారు. ఈ దాడులలో సిబ్బంది లు రాఘవయ్య, యోగానంద, సుధాకర్, సురేష్, గంగా భవాని లు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో బలహీన వర్గ విద్యార్థులకు అన్యాయం

విశాలాంధ్ర-పీలేరు: తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సూచనలతో బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పీలేరు నియోజకవర్గం అధ్యక్షుడు అగస్తేశ్వర్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది . ఈ సందర్భంగా ఆగస్తేశ్వర మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చి మూడున్నర ఏళ్ల కాలంలో విదేశీ విద్య పథకం పూర్తి గా నీరుగారిపోయిందని బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు తీరని అన్యాయం జరిగిందని, సీఎం జగన్ రెడ్డి విదేశీ విద్యను దూరం చేసి విద్యార్థుల పాలనలో శాపంగా అని ఈ పథకం ద్వారా కేవలం 213 మంది విద్యార్థులకు మాత్రమే లబ్ధి చేకూరిందని చెప్పారు. మిగిలిన వారంతా విదేశాల్లోనే ఆయా కళాశాల ల సమీపంలోని హెూటల్లో రెస్టారెంట్ల లో పార్ట్ టైం పనులు చే సు కుంటూ చదువుకుంటున్నారని. విదేశీ విద్యాపథకాన్ని నమ్ముకుని పంపిన తల్లిదండ్రులు అయోమయ అయోమయం పడి అష్ట కష్టాలు పడుతున్నారని ఇది ఎంతవరకు సమంజసం అన్నారు. ఇకనైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి విదేశీ విద్యా పథకాన్ని నిధులు కేటాయించి విదేశీ విద్యను ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టి నాయకులు శ్రీనివాస్ వర్మ,, మండల ఎస్సీ సెల్ నాయకులు అశోక్ కుమార్, ఎస్సీ సెల్ రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వాహ కార్యదర్శి మోహన్, తెలుగుదేశం పార్టీ పీలేరు నియోజకవర్గం తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ అవినాష్ రెడ్డి, తెలుగు యువత కార్యదర్శి సనావుల్లా, టీవీ రమణ, లైబ్రరీ సత్యం, రాజా, రాంబాబు, రాకేష్, చెన్నయ్య, టిడిపి యువ నాయకుడు విష్ణు తేజ, సాయి, మంజు మరియు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

మృత్యువు జంక్షన్.. వైజంక్షన్.!

- స్వీయనియంత్రణే ప్రత్యామ్నాయం
- బోయినపల్లి జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు
- మితిమీరిన వేగం.. నిర్లక్ష్యం..
- తల్లిదండ్రులకు గర్భకోశాన్ని మిగిల్చుతున్న ప్రమాదాలు
- సత్ఫలితాలివ్వని పోలీసుల చర్యలు
- తీవ్ర ఆందోళన కలిగిస్తున్న ప్రమాదాలు

విశాలాంధ్ర -రాజంపేట: జీవితమంటే లెక్క లేదు.. ప్రాణాలంటే భయం లేదు. ఏమవుతుంది లేనన్న నిర్లక్ష్యం.. చట్టాలపై చిన్న చూపు.. వెరసి ఒళ్ళు తెలియని వేగం.. ఫలితం ప్రాణాలు గాలిలో కలిసిపోవడం! భద్రతా ప్రమాణాలు పాటించాలన్న స్పృహ ఉండదు.. మన వేగం ప్రాణాంతకరం కాకూడదన్న ఆలోచన ఉండదు. ఎన్నో విజయాలను సొంతం చేసుకుని పూలదండలతో అభినందనలు అందుకోవలసిన వయసులో ఫోటోలకు దండలు పడుతున్నాయి. క్షేమంగా ఇంటికి రావాల్సిన వారు స్మశానానికి పయనమవుతున్నారు. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమే రాజంపేట మండల కేంద్రంలోని బోయినపల్లి బైపాస్ జాతీయ రహదారిలో ఉన్నటువంటి వై జంక్షన్ అని చెప్పడంలో సందేహం లేదు. రెండు రోజుల క్రితం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థి దుర్మరణం పాలయ్యారు. గతంలో కూడా ఈ రహదారిపై అత్యధికంగా యువకులే మృత్యువాత పడ్డారు. ఈ జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. సువిశాలమైన ఈ రహదారి రోడ్డు ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. అతివేగం.. మద్యం మత్తు.. నిద్రమేమి.. నిర్లక్ష్యం తదితర కారణాలతో జిల్లాలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఎందరో ప్రాణాలు కోల్పోతూ గర్భశోకాన్ని మిగులుస్తోంది. జిల్లాలో రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. నిత్యం ఎక్కడో ఒకచోట రోడ్డు ప్రమాదం జరుగుతూనే ఉంది. ఫలితంగా అనేక మంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి.మరికొందరు విగత జీవులై పోతున్నారు. జిల్లాలో జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనాల్లో స్వయం కృతంతో కొందరు, ఇతరుల నిర్లక్ష్యం, అతివేగం,నిద్రమత్తు వంటి కారణాలతోనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఖరీదైన వాహనాలు రై..రై మంటూ దూసుకెళుతూ.. చివరికి అది ప్రాణాలు మింగేసి గర్భశోకం మిగిలిస్తోంది. ఆరు గంటలు ప్రయాణం చేయాల్సిన దూరాన్ని కేవలం నాలుగు గంటల్లోనే చేరితే వచ్చే లాభం ఏమిటి! మద్యం మత్తులో ఒళ్ళు తెలియని వేగంతో జరిగే అనర్థానికి ఎవరు బాధ్యులు! వేగం ఎక్కడ అవసరం, ఎక్కడ అనవసరం అని విచక్షణ ఉండాలి. ప్రాణం తీసే వేగం, చూసేవారి నరాలు తెగిపోయే వేగం ఎన్నటికీ ప్రమాదకరమే. వేగం.. వెన్నంటి ఉండే శత్రువు.. ఇంకా చెప్పాలంటే వెంటాడే మృత్యువు. వేగం పెరిగిన కొద్దీ మృత్యువుకి దగ్గరవుతున్నట్లే, పగలైనా, రాత్రయినా ఎప్పుడు ప్రాణాంతకమే. వాహనం నడిపే వారికి, వాహనంలో ఉన్నవారికి, ప్రాణ సంకటమే. వాహనం నడిపేవాడు ఒక్కడు అజాగ్రత్తగా ఉంటే ఎన్నో ప్రాణాలకు మృత్యువు పొంచి ఉన్నట్టే. మరెందరికో గర్భశోకం గుమ్మం దాకా వచ్చినట్టే.వాహన వేగానికి మద్యం మత్తు తోడైనా, నిద్రలేమి జత కలిసినా, నిర్లక్ష్యం పేరుకుపోయినా.. మృత్యు తిష్ట వేసినట్లే! జాతీయ రహదారులపై ప్రతిరోజు ఎక్కడో ఒకచోట జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తోంది. ఉమ్మడి జిల్లాలో గువ్వల చెరువు ఘాట్, నందలూరు, ఊటుకూరు, బాకరాపేట, కడప తిరుపతి జాతీయ రహదారిపై ఇటీవల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి.

స్వీయ నియంత్రణే ప్రత్యామ్నాయం: రోడ్డు ప్రమాదాలు తగ్గాలన్నా.. మరణాల రేటు కుదించాలన్నా వేగా నియంత్రించుకోవడం మినహా మరో ప్రత్యామ్నయం లేదు. పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్న.. వాహనదారుడు స్వీయ నియంత్రణ అవసరం.ఇది ఒకరు చెబితే వచ్చేది కాదు. ప్రాణాలతో చలగాటం ఎప్పటికీ ప్రమాదకరమే.దుర్ఘటన జరిగిపోయిన తర్వాత బాధపడితే లాభం లేదు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత గుర్తుంచుకోవాలి.ఒక చిన్న తప్పు పెను ప్రమాదానికి దారితీస్తుంది.

మృతుల్లో యువకులే ఎక్కువ: జిల్లాలో రోడ్డు ప్రమాదాల బారిన పడి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు.ఈ సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతూనే వస్తోంది. ఇందుకు ప్రధాన కారణం మితిమీరిన వేగం అని చెబుతున్నారు. అయితే రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిలో సగం మంది యువకులే ఉండడం గమనార్హం.వీరి మరణాలు తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుచుతోంది.

సత్ఫలితాలివ్వని పోలీసుల చర్యలు: జాతీయ రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రవాణా శాఖ, పోలీసులు చేపడుతున్న చర్యలు సత్ఫలి తాలు ఇవ్వడం లేదని ప్రజల నుండి బహిరంగంగా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. లైసెన్స్, మద్యం సేవించి వాహనం నడిపే వారిపై, త్రిబుల్ రైడింగ్, రికార్డులు లేని వాహనదారులపై ఫైన్‌లు వేస్తున్నారే తప్ప ప్రమాదం జరిగే ప్రాంతాలలో రక్షణ చర్యలు చేపట్టడం లేదనే అపవాదను మూట కట్టుకున్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో బారికేడ్లు ఏర్పాటు చేస్తే కొంతవరకైనా ప్రమాదాలు తగ్గుతాయని ప్రజల నుండి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

విదేశీ విద్యా పథకంలో జగన్ ప్రభుత్వం విఫలం: టిడిపి

విశాలాంధ్ర-పీలేరు: విదేశీ విద్యా పథకంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పీలేరు టిడిపి నాయకులు పురం రామ్మూర్తి, స్పోర్ట్స్ మల్లీ,సురేంద్ర, సుభాష్, లడ్డు జాఫర్,బుజ్జి,వసంతాల రాజ ల ఆధ్వర్యంలో పీలేరు పట్టణంలో నిరసన తెలియజేస్తూ స్థానిక తహసిల్దార్ రవికి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విదేశీ విద్యా పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ,కాపు వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మోసం గురించి ప్రజలకు తెలియజేయడమే టిడిపి ధ్యేయమని అన్నారు.బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలలోని ప్రతిభావంతులైన విద్యార్థులు విదేశాలలో చదువుకునేందుకు వీలుగా గత ప్రభుత్వాలు విదేశీ విద్య పథకాన్ని ప్రారంభించాయని అన్నారు. 2013లో ప్రారంభమైన పథకం నిర్విఘ్నంగా కొనసాగుతూ వచ్చిందని గతంలో 2014 నుండి 2019 వరకు మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు వర్గాలకు చెందిన సుమారు 4,923 మంది విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి పది లక్షల చొప్పున 364.98 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం మూడు సంవత్సరాలు అయినా విదేశీ విద్య పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ గొప్పలు చెప్పుకుంటుందని అన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం విదేశీ విద్య పథకాన్ని రద్దు చేయలేదని కొనసాగిస్తున్నామని తొలి దఫా అసెంబ్లీ సమావేశాలు పేర్కొన్నప్పటికీ అది అసంబద్ధంగానే ఉందని అన్నారు. అంతేకాకుండా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరును పథకానికి తొలగించి ముఖ్యమంత్రి పేరు పెట్టుకోవడం ద్వారా రాజ్యాంగ నిర్మాతను అవమానించడమేనని అన్నారు. మరోవైపు క్యుఎస్ 200 ర్యాగింగ్ కలిగిన వర్సిటీలో సీటు వచ్చిన వారికి పథకం రాకపోవడం దుర్మార్గమైన నిర్ణయం అని అన్నారు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలలో కూడా క్యూయస్ 500 ర్యాకింగ్ యూనివర్సిటీలో సీటు వచ్చిన వారికి కేంద్ర పథకాలు అందుతున్నాయని అన్నారు. కానీ ఏపీలో క్యూస్ 200 యూనివర్సిటీల నిబంధనల అర్హతలను అర్హులను కుదించేందుకు చేసిన దురదశ పూర్వకమైన చర్య అని ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ, కాపు వర్గాల్లోని అల్పదాయకవర్గాల వారి జీవన స్థితిగతులను మార్చేలా రూపొందించిన పథకాన్ని ఇన్నాళ్లు అమలు చేయకుండా పోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విదేశీ విద్య పథకం అమలుకు విధించిన నిబంధనలను తరలించాలని వారు పేర్కొన్నారు. ఇందుకు నిరసనగా స్థానిక తహసీల్దారుల వద్ద వినతి పత్రాలను సమర్పించడం జరిగిందని టిడిపి వర్గాలు పేర్కొన్నాయి.

వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం 10వ జాతీయ మహాసభలు ఫిబ్రవరి 15 నుంచి 18వ తేదీ వరకు కోల్ కత్తా నగరంలో జరుగుతున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం జయరామయ్య, పందికాళ్ళ మణి తెలిపారు. బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో జాతీయ మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ మహాసభలకు దేశంలోని నలుమూలల నుండి ఉద్యమ నాయకులు ఢిల్లీ రైతాంగ ఉద్యమ నాయకులు సామాజిక ఉద్యమ నాయకులతోపాటు వేలాదిమంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ శివయ్య, ఆనందయ్య, చెంగయ్య ,పెంచలయ్య, యెర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

100 లీటర్ల నాటు సారా స్వాధీనం

-ఆటో,ద్విచక్ర వాహనం సీజ్- ముగ్గురు అరెస్ట్

విశాలాంధ్ర - సుండుపల్లి : 100 నాటు సారాయి స్వాధీనం చేసుకుని ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలోని పెదినేని కాలు గ్రామపంచాయతీ ఆంజనేయ స్వామి గుడి దగ్గర మంగళవారం

స్కూళ్లలో పోలీసుల అవగాహనా కార్యక్రమాలు

విశాలాంధ్ర-కడప క్రైం : జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు స్కూళ్లలో వివిధ అంశాలపై విద్యా ర్థు లకు పోలీస్ అధి కారులు అవగాహన కల్పించారు. ఫోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, 'దిశ' యాప్ , ఈవ్ టీజింగ్, డయల్ - 100, రహదారి భద్రత, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సోషల్ మీడియా, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.

అచ్చెన్నాయుడుని కలిసిన లక్ష్మీ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : టీడీపీ నాయకుడు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ అలంఖాన్‌పల్లెకు చెందిన జి.లక్ష్మిరెడ్డి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయు డుని కలిశారు. ఆయన బుధవారం టీడీపీ రాష్ట్ర కార్యాలయంలోని కొందరు ముఖ్యులతో కలిసినట్లు సమాచారం. కడప తెలుగుదేశం టికెట్ రేసులో ఉన్న కార్పొరేటర్ ఉమాదేవి మామ లక్ష్మిరెడ్డి రాష్ట్ర కార్యాలయంలోని కొందరు ముఖ్యులతో అచ్చెన్నాయుడును కలవడం పట్ల పలు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీ కార్యాల యంలో ముఖ్యులతో కలిసిన సందర్భంగా ఆయనతో వారు కడప అసెంబ్లీ పై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. పార్టీ గత ఎన్నికల ఫలితాలు చూస్తే 54 వేట్ల డెఫ్‌షీట్‌లో ఉంది. దీన్ని అధికమించడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయాలి, కడపలో ఎలాంటి వ్యూహంతో ముందుకెళితే తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం లభిస్తుందన్న పలు అంశాలపై ఈ సందర్భంగా చర్చకు వచ్చినట్లు సమాచారం.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఓవర్సీస్ అవకాశాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజ నీరింగ్ కళాశాలలో బుధవారం నాడు విదేశీ విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ఇంజ నీరింగ్ విద్యార్థినీ విద్యార్థుల కోసం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సు నందు శ్రీ వెన్సీ టెక్నాలజీస్ మరియు కేకే ఓవర్సీస్ సంస్థల ప్రతినిధులైన జె.దుర్గ,పి. మల్లికార్జున ట్రైనర్ , వై కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉన్నత విద్య కోసం విదేశాల కు వెళ్ళు విద్యార్థిని విద్యార్థుల కోసం జి ఆర్ ఈ,టోఫెల్,మరియు ఐఇఎల్టిఎస్ వంటి ప్రవేశ పరీక్షల కోసం శిక్షణ గైడెన్స్ మరియు వీసా పొందడం వంటి సందేహాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల శ్రీ వెన్సీ టెక్నాలజీ సంస్థతో ఎం ఓ యు ఒప్పందం చేసుకున్నదని కావున విద్యార్థినీ విద్యార్థులు ఈ రెండు సంస్థలు అందించే అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్ సెంటర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పీలేరు: కంభంవారి పల్లె మండలం గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సొరకాయల పేట గ్రామపంచాయతీ మిన్నమరెడ్డి గారి పల్లె ఆరోగ్య ఉపకేంద్రంలో ప్రతి బుధవారం నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి డాక్టర్ ఉషశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రం నందలి లబ్దిదారుల డ్యూలిస్టును, వ్యాక్సినేషన్ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి, కేంద్రం నందు నిర్వహిస్తున్న రిజిష్టర్లను పరిశీలించారు. మీజిల్స్ రూబెల్లా వాక్సినేషన్ వందశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. కోవిడ్ వ్యాక్సినేషన్ వివరాలు, హైరిస్కు గర్భవతుల నమోదు, ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమమునకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. హైరిస్క్ గర్భవతుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారి బర్త్ ప్లాన్ ప్రకారం కాన్పునకు ఆసుపత్రికి తరలించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ రేష్మ, జిల్లా కార్యాలయ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నారాయణ, పబ్లిక్ హెల్త్ నర్స్ రమాదేవి, ఆరోగ్య పర్యవేక్షకులు పురుషోత్తం, స్టాఫ్ నర్స్ జలజ, ఫార్మసిస్ట్ రమణి, ల్యాబ్ టెక్నీషియన్ స్వర్ణలత, ఆరోగ్య కార్యకర్త రహీన బేగం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

మహిమాన్వితురాలు మరియమాత లూర్థుమాతను దర్శించి దీవెనలు పొందండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మహిమాన్వి తురాలు మరియమాత అని, లూర్థు మాతను దర్శించి ఆమె దీవెనలు పొందాలని ఏలూరు జ్ఞాన కేంద్రం డైరెక్టర్ ఫాదర్ బెన్నీ అన్నారు. కడప నగరంలోని మరియాపురంలో వెలసిన లూర్థుమాత తిరుణాల మహోత్సవాల్లో భాగంగా బుధవారం ఏడవ రోజు పాత చర్చిలో ఆవరణంలో ఏర్పాటు చేసిన సమిష్టి దివ్య బలి పూజాను దువ్వూరు విచారణ గురువు ఫాదర్ సుప్రియన్‌తో పాటు పలువురు గురువులు నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రధాన ప్రసంగం ఫాదర్ బెన్నీ చెప్పారు. సకల మానవాళిని రక్షించేందుకు మహోన్నతుడు దేవాది దేవుడైన ఏసుక్రీస్తు మానవ రూపంలో ఈ లోకంలో అవతరించాడని చెప్పారు. ప్రతి మానవుడు ఎన్నో కలలు కంటాడని, దేవుడు మాత్రం అందరికీ ఒకే రీతిగా చూస్తాడని ఆయన అన్నారు. అయితే కొన్ని కుటుంబాల్లో దీవెనలు, దేవుని ఆశీర్వాదాలు లేవని, వారు ఎన్నో కష్టనష్టాలను అనుభవిస్తున్నారని ఆయన అన్నారు. దేవుడు మానవులకు ఎంతో ప్రాముఖ్యత ను ఇచ్చాడని, అయితే నాకే ఎందుకు ఈ కష్టాలు వస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. ప్రతి ఒక్కరూ మారు మనస్సు పొందడమే సరైన మార్గమని చెప్పారు. ఈ దివ్య బలి పూజా లో కొప్పర్తి విచారణ ఫాదర్ పి.బాలసుందరం, మరియాపురం విచారణ ఫాదర్ బిరుసు రాజా, సహాయ గురువు కైపు చంద్ర, ఫాదర్ జయప్రకాష్ రెడ్డి, ఫాదర్ మనోహర్, తిరుణాల కమిటీ అధ్యక్షులు వారాధి జోసెఫ్, సభ్యులు నందిమండలం విజయరాజు, అల్లూరి జోజప్ప, నాగూరు దానం, కోశాధికారి ఉప్పలపాటి విజయభాస్కర్ పాల్గొన్నారు. ఇందులో పీఠం అలంకరణ, భక్తి గీతాలాపన ఆరోగ్య మాత విచారణ సిస్టర్స్ చేశారు.

మైనారిటీల సంక్షేమం కోసం జస్టిస్ రంగనాథ మిశ్రా కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి

ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు డా.ఫరూక్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మైనారిటీ ప్రజల సామాజిక, విద్యా, ఆర్థిక, రాజకీయ రంగాలలో లోతైన పరిశోధనలు చేసిన జస్టిస్ రంగనాథ మిశ్రా కమిషన్ నివేదిక ను వెంటనే అమలు చేయాలని కడపకు విచ్చేసిన కేంద్ర మైనారిటీ కమీషన్ మెంబర్ సయ్యద్ షహజాదీ సాహెబ్‌కి ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు డా,యస్.ఎ.యస్.ఫరూక్ నివేదించారు. కడప పట్టణానికి విచ్చేసిన కడపకు విచ్చేసిన కేంద్ర మైనారిటీ కమీషన్ మెంబర్ సయ్యద్ షహజాదీ సాహెబ్‌కి మైనారిటీ ప్రజల సామాజిక న్యాయం కల్పించాలని సమాజం అత్యంత వెనుకబాటుతనంలో జీవిస్తున్న మైనారిటీ విద్యాభివృద్ధికి గతంలో కేంద్రం కేటాయించిన ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను పూర్తి రద్దు చేయడం అన్యాయమని..తిరిగి పునఃప్రారంభించాలని, కేంద్రం ఓబీసీ నందు రిజర్వేషన్ కల్పించాలని, దేశ వ్యాప్తంగా ఉర్దూ అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రధానమంత్రి 15 అంశాల సూత్రం.. కార్యక్రమాన్ని అమలు పరచాలని, మౌలానా ఆజాద్ ఉర్దూ యూనివర్శిటీ, రీజనల్ సెంటర్ ను అమరావతిలో ఏర్పాటు చేయాలని తదితర అంశాలను వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి కేంద్రం మైనారిటీ కమీషన్ మెంబర్ సానుకూలంగా స్పందించి కేంద్రం దృష్టికి సమస్యలను తీసుకొని పోయి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్‌మేవా జిల్లా అధ్యక్షులు జలీల్‌ఖాన్, జిల్లా గౌరవ సలహాదారులు గౌస్ పీర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇలియాస్ బాషా, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త ఓటర్ల జాబితాపై అవగాహన కలిగి ఉండాలి

రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్‌రాయుడు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండలంలోని ప్రతి టీడీపీ కార్యకర్త ఓటర్ల జాబితాపై అవగాహన కలిగి ఉండాలని అప్పుడే దొంగ ఓట్లకు అవకాశం ఉండదని రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి, రాజంపేట టీడీపీ అసెంబ్లీ ఇన్‌చార్జి బత్యాల చెంగల్‌రాయుడు అన్నారు. బుధవారం ఒంటిమిట్ట మండలంలోని ముస్లిం మైనార్టీ షాదీఖానాలో బూత్ కమిటీ కన్వీనర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సు మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు గజ్జెల నరసింహారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మహిళా కార్యదర్శి ఓబినేని సుబ్బమ్మ ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఒంటిమిట్ట మండలంలోని 32 బూత్ కన్వీనర్లను 2023 సంవత్సరం ఓటర్ల జాబితాను వారికి అందజేశారు. వీటిపైన పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, రెండోసారి వెరిఫికేషన్ చేయాలని ఆయన బూత్ కన్వీనర్లు, సభ్యులకు సూచించారు. పూర్తిస్థాయిలో వెరిఫికేషన్ చేసి పార్టీ కార్యాలయానికి అందజేయాలన్నారు. ప్రస్తుతం పార్టీ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని ప్రతి ఇంట్లో ఎన్ని ఓట్లు ఉన్నాయో గుర్తించి జీయోట్యాగింగ్ చేయాలని ఆయన సూచించారు. ఓటర్లను వెరిఫికేషన్ చేసి ఏ డోర్‌నెంబరులో ఎంత మంది ఉన్నారో వారి ఓట్లను నివసిస్తున్న వారి ఉప కులాలను సమాచారాన్ని అందజేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు 2023 సంవత్సరం లిస్టు ప్రకారం సేకరించి అందులో పొందుపరచాలన్నారు. ఒంటిమిట్ట మండలంలోని ప్రతి టీడీపీ కుటుంబ సభ్యులు ఎలాంటి విబేధాలు లేకుండా టీడీపీకి కలిసికట్టుగా పనిచేసి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జెల నరసింహారెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఓబినేని సుబ్బమ్మ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కాపు నాయకుడు కొత్తపల్లె పంచ వెంకటయ్య, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు, టీడీపీ యువ నాయకులు ఉన్నం కిరణ్‌కుమార్, టీడీపీ మాజీ ప్రధాన కార్యదర్శి పిపి రమణ, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు మౌలాలి, లాయర్ రామదాసు, మోదగల నరసింహులు, మోదగల హరి ప్రసాద్, తుమ్మలకుంట ఈశ్వరయ్య, చౌదయ్య, నామాల వెంకటసుబ్బయ్య, మామిడి ప్రభాకర్, పామూరు సుబ్రమణ్యం, ఉగ్గురాళ్లపు వెంకటరమణ, గ్యాస్ బాబయ్య, ఆంజనేయు లురెడ్డి, సాలాబాద్ సుబ్బారెడ్డి, సాలాబాద్ పెంచలయ్య, నడింపల్లె వెంకట సుబ్బారెడ్డి, నడింపల్లె ఎస్సీసెల్ నాయకుడు చెన్నయ్య, లాయర్ ఆదినారాయణ, డా.జిలానీ, మైనార్టీ నాయకుడు ముతవల్లి, అమానుల్లా, షఫీవుల్లా, మామిళ్ల కృష్ణయ్య, మామిళ్ల ఈశ్వరయ్య, కోనరాచపల్లె కరీముల్లా బాష, టీడీపీ కార్యకర్తలు, బూత్‌కన్వీనర్లు పాల్గొన్నారు.

గంగమ్మ జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పన త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలి

అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లె : ఈనెల 21, 22న జరగబోవు శ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత జాతర మహోత్సవం సందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించేందుకు అటు అధికారులు, ఇటు ఆలయ సిబ్బంది త్వరితగతిన ఏర్పాట్లను పూర్తి చేయాలని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, వైఎస్ఆర్ టి.ఎఫ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు శివశంకర్ రెడ్డిలతో కలిసి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి బుధవారం అనంతపురం గంగమ్మ దేవతను దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర ప్రాంగణంలో జరుగుతున్న పనులపై ఆరా తీశారు. జాతరకు వచ్చే భక్తులకు ముందస్తుగా తాగునీటి సమస్య లేకుండా చేతిపంపులకు మరమ్మతులు చేయాలని మోటార్ల రిపేర్లను చేయించాలని సూచించారు.అదనపు విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ లను ముందస్తు గా ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా కు అంతరాయం లేకుండా చూసుకోవాలని సూచించారు. భక్తులకు శాశ్వత మరుగు దొడ్లతో పాటు తాత్కాలిక మరుగుదొడ్లను కూడా అదనంగా ఏర్పా టు చేయాలని సూచించారు. బోనాలు సమర్పించే భక్తులకు భారీ కెడ్లను ఆలయం ముందు ఏర్పాటు చేసి విశా లంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం, పూజారులు సుబ్బయ్య , రెడ్డి శేఖర్, సుబ్బరా యుడు, పాల్గొన్నారు.